ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి

పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -111 | పేజీలు - 8 వెల - 03/- | శనివారం 8 ఆగస్టు 2026

# చేనేత నైపుణ్యాలకు మెరుగులు






**ఇంకా చేయాలని ఉందిగానీ, ఖజానా ఖాళీ**

**చేనేత నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాం**

**కారిడార్,ఎయిర్‌పోర్ట్ వస్తే చీరాలకు మహర్దశే**

**అడ్డంకులెన్ని వచ్చినా రాష్ట్ర హితంపై రాజీ లేదు**

**'నేతన్న సేవలో' పథకానికి సీఎం శ్రీకారం**

**71,536 కుటుంబాల ఖాతాల్లో 179 కోట్లు జమ**

**బాపట్ల, ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):**
ఆర్థిక కష్టాలున్నా సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రం హితం కోరే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రెండేళ్లలో రూ. 1,50,000 కోట్ల సంక్షేమం అందించామన్నారు. ఇంకా చేయాలని ఉందిగానీ ఖజానా మిగతాది 2లో...

# డీఎస్సీపై వస్తున్న ఆరోపణలను ఖండించిన విద్యాశాఖ

**ఏపీ డీఎస్సీపై తమీమ్ అన్సారియా మరోసారి క్లారిటీ**

**హారిజాంటల్ రిజర్వేషన్ ప్రకారమే నియామకాలు జరిగాయని వెల్లడి**

**ఎంపికైన అభ్యర్థులు ఆందోళన చెందవద్దని స్పష్టీకరణ**

**అక్టోబర్‌లో కొత్త డీఎస్సీ నోటిఫికేషన్.. డిసెంబర్‌లో పరీక్షలు**

**అమరావతి ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):**
మెగా డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణలు, దుష్ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మరోసారి తీవ్రంగా ఖండించింది. ఎంపిక ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు తావులేదని, హారిజాంటల్ రిజర్వేషన్ నిబంధనలను పక్కాగా అమలు చేశామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో నిరుద్యోగులకు తీపి కబురు అందిస్తూ, అక్టోబర్‌లో మరో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించింది.
రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా మీడియాతో మాట్లాడారు. డీఎస్సీ ఎంపికపై ఇప్పటికే మూడుసార్లు వివరణ ఇచ్చినప్పటికీ, కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అందుకే మరోసారి స్పష్టత మిగతాది 2లో...



# ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు మా అంతర్గత విషయం

## : అమెరికాకు భారత్ గట్టి కౌంటర్

**ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై అమెరికా ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన భారత్**

**ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ**

**విదేశీ నిధుల నియంత్రణపై అమెరికాలోనూ చట్టాలున్నాయని వెల్లడి**

**న్యూఢిల్లీ,ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):**
విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు-2026 (ఫీజ=ూా)పై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు చేసిన విమర్శలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు అనవసరమని స్పష్టం చేసింది. విదేశీ నిధుల నియంత్రణకు సంబంధించి అమెరికాతో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేసింది. మిగతాది 2లో...



# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

**గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు**

**ట్రాఫిక్ ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక**

**లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):**
హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారులోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనామిగతాది 2లో...




# నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

**చార్జ్‌షీట్‌లో సీబీఐ స్పష్టం 20 వేల పేజీల ఆధారాలు ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించినట్టు వెల్లడి**

**ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలున్నట్టు గుర్తించిన ఏసీబీ అధికారులు**

**న్యూఢిల్లీ ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):**నీట్ యూజీ పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనంటూ న్యూ ఢిల్లీలోని జంతర్
మిగతాది 2లో...

# బీసీల రక్షణకు చట్టం..

**ప్రకటించిన సీఎం చంద్రబాబు**

**ఇప్పటికే చట్టం ముసాయిదా సిద్ధమైందని చీరాలలో ప్రకటించిన ముఖ్యమంత్రి**

**బీసీ వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు స్పష్టీకరణ**

**చేనేత దినోత్సవం సందర్భంగా 'నేతన్న సేవలో' పథకం కింద రూ.179 కోట్లు విడుదల**

**ఆర్థిక కష్టాలున్నా అభివృద్ధి, సంక్షేమంలో రాజీ పడబోమని చంద్రబాబు స్పష్టం**

**అమరావతి ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీల) సంక్షేమం, సంరక్షణే ధ్యేయంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, వారి ప్రయోజనాలను కాపాడేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురానున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇప్పటికే 'బీసీ సంరక్షణ చట్టం' ముసాయిదా సిద్ధమైందని ఆయన వెల్లడించారు. మిగతాది 2లో...



# సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

**నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు**

**రద్దు చేసిన పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్**



**హైదరాబాద్‌ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):**
జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. 2లో...

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

**పలు కీలక శాఖలకు కొత్త కార్యదర్శుల నియామకం**

**కొంతమంది అధికారులకు పూర్తి అదనపు బాధ్యతల అప్పగింత**

**ఐఏఎస్ ఆమ్రపాలి సహా కొందరికి పోస్టింగ్ ఇవ్వకుండా జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశం**

**గోదావరి పుష్కరాలకు ప్రత్యేక, సంయుక్త ప్రత్యేక అధికారుల నియామకం**

**అమరావతి ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో భారీ స్థాయిలో పరిపాలన ప్రక్షాళన జరిగింది. పెద్ద ఎత్తున ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను బదిలీ చేస్తూ, మరికొందరికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు (జీవో ఆర్టీ నెం.1539) జారీ చేశారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. విద్యా, పర్యాటక, రవాణా, గృహనిర్మాణం వంటి కీలక శాఖలకు కొత్త అధిపతులు రాగా, కొందరు సీనియర్ మిగతాది 2లో...




# మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం

**ఫ్లోరోసిస్ రక్కసిని (రూపు)మాపిన వ్యవస్థ**

**కాంగ్రెస్ నిర్లక్ష్యంతో నిర్వీర్యం : మాజీమంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాదఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణలో ప్రతి ఇంటికీ సురక్షిత, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన మిషన్ భగీరథ పథకం నేటితో పదేండ్లు పూర్తి చేసుకోవడం సంతోషకరమని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో ఇంటింటికీ తాగునీటి విప్లవానికి దశాబ్ది కాలం పూర్తయ్యిందని ఎక్స్ వేదికగా శుక్రవారం వీడియోను షేర్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ.. దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో ఫ్లోరోసిస్ రక్కసిని మిగతాది 2లో...



# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

వేస్తున్నారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జగద్గిరిగుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్‌ఆర్టీసీ గతంలో హెచ్‌ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ ఐదేళ్లకోసారి సమీక్షిస్తామని హెచ్‌ఎంటీ అధికారులు చెప్పారన్నారు. దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఈ ప్రతిపాదనను టీజీఎస్‌ఆర్టీసీ తిరస్కరించిందని గడ్కరీ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్‌ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్‌ఆర్టీసీకి కేటాయించిందని గడ్కరీ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.

# మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

రూపుమాపిన సుజల వ్యవస్థగా పేరుగాంచిందని వివరించారు. మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టితో రూపుదిద్దుకున్న మిషన్ భగీరథ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిర్వీర్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా పదేండ్ల క్రితం ఇదే రోజు గొప్ప ఆలోచనతో ప్రారంభమైన ఈ పథకం ప్రజల తాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపిందని తెలిపారు. మిషన్ భగీరథ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న అతిపెద్ద తాగునీటి మౌలిక వసతుల ప్రాజెక్టుగా నిలిచిందని గుర్తు చేశారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచి హర్ ఘర్ జల్ పథకం అయిందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఒక పథకం కాదనీ, తెలంగాణ ప్రజల జీవితాలను మార్చిన మహత్తరమైన ప్రణాళిక అని వివరించారు.

రాష్ట్రంలో ఏ ఇంట్లోనూ తాగునీటి కోసం ఇబ్బంది ఉండకూడదనీ, ఏ తల్లి కూడా బిందె పట్టుకుని కిలోమీటర్ల దూరం నడవకూడదనీ, ఏ గ్రామం కూడా వేసవిలో నీటి ఎద్దడి ఎదుర్కోకూడదనే సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం ఈ బృహత్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

# సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు మా అంతర్గత విషయం

(మొదటి పేజీ తరువాయి)

అమెరికాకు చెందిన రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి రైలీ మూర్ ఆగస్టు 4న మాట్లాడుతూ, ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు క్రైస్తవులపై జరుగుతున్న స్పష్టమైన దాడి అని ఆరోపించారు. ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా లేదా పునరుద్ధరణ జరగకపోయినా.. చర్చిలు, మతపరమైన స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం తన నియంత్రణలోకి తీసుకునే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఈ విమర్శలపై గురువారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత్‌లో చట్టాల రూపకల్పనకు పటిష్ఠమైన ప్రజాస్వామ్య ప్రక్రియ ఉందని, దేశీయ చట్టాలను సరైన కోణంలో అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు.విదేశాల నుంచి వచ్చే విరాళాలను నియంత్రించే 2010 నాటి చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం ఈ కొత్త బిల్లును ప్రతిపాదించింది. దీని ప్రకారం, ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయిన లేదా గడువు ముగిసిన సంస్థల ఆస్తులను, విదేశీ విరాళాలను నిర్వహించడానికి ప్రభుత్వం నియమించిన అధికారికి అధికారాలు లభిస్తాయి. అయితే, ప్రార్థనా స్థలాల మతపరమైన స్వభావాన్ని యథాతథంగా కాపాడతామని ఈ బిల్లులో స్పష్టం చేశారు.

# డీఎస్సీపై వస్తున్న ఆరోపణలను ఖండించిన విద్యాశాఖ

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నామని తెలిపారు. ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని, కేవలం అర్హులైన అభ్యర్థులకే పోస్టులు దక్కాయని ఆయన నొక్కిచెప్పారు.

"డీఎస్సీ నిర్వహణలో 12 రకాల ప్రమాణాలను అనుసరించాం. ఎంపికైన వారి మెరిట్, సెలక్షన్ జాబితాలను ఆన్‌లైన్‌లో ఎప్పుడైనా చూసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు, ప్రభుత్వం వారికి పూర్తి అండగా ఉంటుంది. ఎవరికైనా ఏవైనా అనుమానాలుంటే నేరుగా అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చు," అని కమిషనర్ వివరించారు. ఉద్యోగాలు రాని అభ్యర్థులు వదంతులను నమ్మి నిరుత్సాహపడకుండా, రాబోయే డీఎస్సీపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. అక్టోబర్‌లో కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తామని తమీమ్ అన్సారియా వెల్లడించారు.

# నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

(మొదటి పేజీ తరువాయి)

మంతర్ వద్ద విద్యార్థులు చేసిన సుదీర్ఘ పోరాటం విజయాన్ని సాధించింది. ఎట్టకేలకు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే 2026 నీట్ యూజీ పేపర్ ఎలా లీకైందన్న అంశంపై సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 94 పేజీలతో సీబీఐ ఓ నివేదికను తయారు చేసింది. సీబీఐ ఛార్జ్‌షీట్ వివరాల ప్రకారం ఌ ముగ్గురు సబ్జెక్టు నిపుణులు ప్రశ్నలను కంఠస్థం చేసి, చిట్టాల మీద రాసుకుని, బుక్స్‌లో సంబంధిత పేరాగ్రాఫ్‌లను మార్క్ చేసి మరీ పేపర్ లీకేజీకి పాల్పడ్డారు.

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సంబంధించిన బృందంలోని ముగ్గురు సబ్జెక్ట్ నిపుణులు పేపర్ లీకేజీకి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే బృందంలో ఆ ముగ్గురూ ఉన్నారనీ, పీవీ కులకర్ణి, మనీశ్ మాంధారే, మనీషా హవల్దార్.. అనే ముగ్గురు నీట్ యూజీ పేపర్ లీకేజీకి కారణమని ప్రాథమికంగా గుర్తించినట్టు తెలిపింది. కెమిస్ట్రీ సబ్జెక్టులో కులకర్ణి నిపుణుడు. వృక్ష శాస్త్రంలో మాంధారే, భౌతిక శాస్త్రంలో హవల్దార్ నిపుణులు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటివరకు మొత్తం 13 మంది నిందితులను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఎన్టీఏ సెంటర్‌లో ప్రశ్నాపత్రాలను తయారు చేస్తున్న సమయంలోఌ ఈ ముగ్గురు నిందితులు ప్రశ్నలను కాపీ చేసి వాటిని చీటీలపై రాసుకున్నారనీ, కొన్ని ప్రశ్నలను ఎన్సీఈఆర్టీ బుక్స్‌లో ఉన్న పేరాగ్రాఫ్‌ల్లో మార్క్ చేసినట్టు సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా వివరించింది. ఆ ముగ్గురు నిందితులకు ఎన్టీఏలో క్వశ్చన్ సెట్టింగ్, ట్రాన్స్‌లేషన్ సెక్షన్లకు యాక్సెస్ ఉందని సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా తెలిసింది. ఎన్టీఏ సెంటర్ నుంచి సేకరించిన సమాచారాన్ని నమ్మకమైన వ్యక్తులు, కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యార్థులకు చేరేలా చేశారనీ, అయితే ఈ ప్రక్రియ డిజిటల్ విధానాలను వాడకుండా .. నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేశారని తెలిపింది. ఆర్థికంగా లాభపడేందుకు, ట్యూషన్ విద్యార్థుల్లో సక్సెస్ రేటును పెంచేందుకు నిందితులు ఇలా చేశారని సీబీఐ పేర్కొన్నది. ప్రయివేటు కోచింగ్ సెషన్స్ సందర్భాల్లో లీక్ చేసిన ప్రశ్నలను విద్యార్థులతో రాయించారని, వాటికి సంబంధించిన ఆధారాలను సేకరించినట్టు కూడా సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో తెలిపింది. తేలికైన ప్రశ్నలను కంఠస్తం చేసి, ఆ తర్వాత తమ హోటల్ రూమ్‌లో వాటిని పేపర్‌పై రాసుకునేవారని ఛార్జ్‌షీట్‌లో సీబీఐ అధికారులు తెలిపారు.

గత మే 12 వ తేదీన పేపర్ లీకేజీ కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 72 మంది ఆఫీసర్లతో బృందాలను ఏర్పాటు చేసింది. 8 మంది సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు కూడా సీబీఐ విచారణకు సహకరించారని తెలిపింది. మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లోని 92 ప్రాంతాలలో సోదాలు చేపట్టారు. ఆ తనిఖీల్లో డిజిటల్, కమ్యూనికేషన్ డివైస్‌లు, డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఆధారాలకు చెందిన ఫోరెన్సిక్ ఇమేజింగ్ జరిగినట్లు సీబీఐ వెల్లడించింది. మే 13వ తేదీన ఈ కేసులో తొలి నిందితుడిని అరెస్టు చేశారు. కోచింగ్ సెంటర్లకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. డబ్బు లావాదేవీల కోణంలోనూ కూడా దర్యాప్తు చేపట్టారు. అనేక బ్యాంక్ అకౌంట్లు, బ్యాంక్ లాకర్లు, డీమాట్ అకౌంట్లను సీజ్ చేసినట్లు సీబీఐ తన రిపోర్టులో పేర్కొన్నది. ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించామన్నారు. ఎన్టీఏ కేంద్రం వద్ద చెకింగ్ కానీ ఫ్రిస్కింగ్ కానీ సమర్థవంతంగా లేవని తెలిపారు. పీవీ కులకర్ణి ఈ కేసులో ఏ2 నిందితుడని, అతను మూడు సెట్ల ప్రశ్నాపత్రాలకు చెందిన ట్రాన్స్‌లేషన్ వర్క్ కూడా చేశారని తెలిపారు. మూడు రోజుల వ్యవధిలో అతను 135 ప్రశ్నలను ట్రాన్స్‌లేట్ చేశాడని తన ఛార్జ్‌షీట్‌లో సీబీఐ పేర్కొన్నది. 13 మంది నిందితుల్లో ముగ్గురు ఎన్టీఏ సబ్జెక్ట్ నిపుణులు, కోచింగ్ వ్యక్తులు, మధ్యవర్తులు, లాభపడిన విద్యార్థులు ఉన్నారని తెలిపింది. ఎన్టీఏలో పనిచేస్తున్న కొందరు తమ అధికారాన్ని వాడుకుని రహస్య సమాచారాన్ని సేకరించినట్టు గుర్తించామన్నారు. ఈ కేసుతో లింకున్న సుమారు 20 వేల పేజీల ఆధారాలను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సీబీఐ సమర్పించింది. విచారణలో భాగంగా 360 మంది సాక్ష్యులను పేర్కొన్నది. ప్రస్తుతం 13 మంది నిందితులు జుడిషియల్ కస్టడీలోనే ఉన్నారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించడం గమనార్హం. మొత్తం 22 మంది అధికారులకు సంబంధించిన బదిలీలు, నియామకాలు, అదనపు బాధ్యతల వివరాలు కింది విధంగా ఉన్నాయి.

**బదిలీలు, నియామకాల వివరాలు:**

1. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (సర్వీసెస్, హెచ్‌ఆర్‌ఎం), సాధారణ పరిపాలన శాఖలో పనిచేస్తున్న షంషేర్ సింగ్ రావత్‌ను బదిలీ చేసి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆయనకు అదనంగా యువజన సర్వీసులు & క్రీడలు, సర్వీసెస్ & హెచ్‌ఆర్‌ఎం, జీపీఎం, ఏఆర్ విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.
2. సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా ఉన్న జె. శ్యామలరావును పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయనకు ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, జీఏడీ (పొలిటికల్) విభాగాల ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు.
3. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న కోన శశిధర్‌ను రవాణా, రోడ్లు-భవనాల శాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయనకు మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శిగా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు.
4. ఎస్జీ & ఎస్డబ్ల్యూ డైరెక్టర్‌గా ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి ఎం. శివ ప్రసాద్‌ను ఏపీఎస్‌ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ మేరకు ఆయన సర్వీసులను రవాణా శాఖకు అప్పగించారు. ఆయనకు ఎస్జీ, ఎస్ డబ్ల్యూ డైరెక్టర్ పోస్టుకు అదనపు బాధ్యతలు కొనసాగుతాయి.
5. ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కాటా అమ్రపాలిని ఆ బాధ్యతల నుంచి తప్పించారు. తదుపరి పోస్టింగ్ కోసం ఆమెను సాధారణ పరిపాలన విభాగానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.
6. ఏపీపీఎస్సీ కార్యదర్శిగా ఉన్న పట్టన్‌శెట్టి రవి సుభాష్‌ను ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయనకు సీఈవో (ఏపీటీఏ), ఏపీపీఎస్సీ కార్యదర్శి పోస్టులకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.
7. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎస్. సురేష్ కుమార్‌ను గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారిగా నియమించారు. ఆయన తన ప్రస్తుత బాధ్యతలతో పాటు ఈ అదనపు విధులను నిర్వర్తిస్తారు.
8. ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న డాక్టర్ నారాయణ భరత్ గుప్తాను గోదావరి పుష్కరాల సంయుక్త ప్రత్యేక అధికారిగా నియమించారు. తన ప్రస్తుత విధులతో పాటు ఈ బాధ్యతలు అదనంగా చూస్తారు.
9. ఏపీ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా ఉన్న ముత్యాలరాజు రేవును పురావస్తు, మ్యూజియంల కమిషనర్‌గా బదిలీ చేశారు. డిప్యూటీ సీఎం వద్ద ఓఎస్డీగా పునర్నియమితులైన కె. వెంకట కృష్ణకు రూరల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.
10. సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా ఉన్న కేవీఎన్ చక్రధర బాబుకు ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ కమిషనర్, జాతీయ ఆరోగ్య మిషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు.
11. పోస్టింగ్ కోసం వేచి ఉన్న హెప్సిబా రాణి కొర్లపాటిని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. ఏపీ గృహ నిర్మాణ కార్పొరేషన్ వీసీ & ఎండీగా, ఏపీ బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం కమిషనర్‌గానూ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.
12. ఏపీ గృహ నిర్మాణ కార్పొరేషన్ వీసీ & ఎండీగా ఉన్న పి. అరుణ్ బాబును బదిలీ చేసి, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. ఆయుష్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు.
13. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీ=ణూ) మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్న ఎన్. తేజ్ భరత్‌కు పోస్టింగ్ ఇవ్వకుండా, సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.
14. ఆర్‌టీజీఎస్ సీఈవోగా ఉన్న ప్రఖర్ జైన్‌ను వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా బదిలీ చేశారు.
15. ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ ఎండీగా ఉన్న గీతాంజలి శర్మకు ఆర్‌టీజీఎస్ సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.
16. సీసీఎల్ఏ కార్యాలయంలో జాయింట్ సెక్రటరీగా ఉన్న చేతన్ టీఎస్‌కు విపత్తుల నిర్వహణ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు.
17. టీటీడీ జేఈవో (హెల్త్, ఎడ్యుకేషన్)గా పునర్నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎ. శరత్‌ను టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారు.
18. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ప్రభల గోపీనాథ్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జేఈవో (హెల్త్, ఎడ్యుకేషన్)గా నియమించారు.
19. పోస్టింగ్ కోసం వేచి చూస్తున్న ఏఏఎల్ పద్మావతిని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సీఈవోగా నియమించారు.
20. పోస్టింగ్ కోసం వేచి ఉన్న ఎం. జయకృష్ణను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించారు.
21. ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీగా ఉన్న బి. అనిల్ కుమార్ రెడ్డిని బాధ్యతల నుంచి తప్పించి, జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.
22. ఏపీ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి బి. సునీల్ కుమార్ రెడ్డికి ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

# బీసీల రక్షణకు చట్టం..

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం బాపట్ల జిల్లా చీరాలలో 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. బీసీలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చంద్రబాబు వివరించారు. "బీసీలకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుంది. వారి సంక్షేమంతో పాటు, రక్షణ కల్పించేందుకు ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాం" అని ఆయన అన్నారు.

కేవలం చట్టం మాత్రమే కాకుండా, వివిధ బీసీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రెండేళ్లలో రూ.505 కోట్లు అందించామని, వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించామని గుర్తుచేశారు. అంతేకాకుండా, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు 3 కిలోవాట్లకు అదనంగా రూ.20 వేల సబ్సిడీ ఇస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రజలందరికీ రూ.2.5 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.

అంతకుముందు, జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని 71,536 అర్హులైన చేనేత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున, మొత్తం రూ.179 కోట్ల ఆర్థిక సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేశారు. చేనేత వృత్తి భారతీయ సంస్కృతికి ప్రతీక అని, చేనేత కళాకారులకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమం-అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. గత పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నామని, పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అమరావతి నిర్మాణంతో రాష్ట్రానికి 'బ్రాండ్ ఇమేజ్' తీసుకువస్తుంటే, కొందరు 'గొడ్డలి జనరేషన్' కుట్రలతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# చేనేత నైపుణ్యాలకు మెరుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఖాళీగా ఉందని వ్యాఖ్యానించారు. బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గ పరిధిలోని కొత్తపేటలో శుక్రవారం జరిగిన 12వ జాతీయ చేనేత దినోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు. నేతన్నల సేవలో... పథకానికి ఆ వేదికపై నుంచి శ్రీకారం చుట్టారు. రూ.25 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 71,536 నేతన్నల కుటుంబాలకు రూ.179 కోట్లను సీఎం విడుదల చేశారు. అనంతరం ప్రజా వేదిక సభలో మాట్లాడారు. 1.27 లక్షల కుటుంబాలు చేనేతపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. "చీరాల పేరు వింటేనే నేతన్నల నైపుణ్యం గుర్తుకు వస్తుంది. చీరాల, వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, పెడ న, శ్రీకాళహస్తి ఉత్పత్తులు విశిష్ఠ గుర్తిం పు పొందాయి" అని సీఎం అన్నారు. చేనేత కార్మికుల కుటుంబాలకు ఉచిత విద్యుత్ కూడా ఇస్తున్నామన్నారు. దీని ద్వారా 62,541 చేనేత కుటుంబాలకు, 10,032 పవర్‌లూమ్ కుటుంబాలకు మేలు జరుగుతోందన్నారు. 85 వేల మంది చేనేతల కు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తున్నాం. స్మాల్ క్లస్టర్ డెవల్‌పమెంట్ ప్రో గ్రాం కింద రూ.10 కోట్ల వ్యయంతో 10 చేనే త క్లస్టర్లకు ఆమోదం తెలిపాం.." అని చంద్రబాబు తెలిపారు. ఆయన ఏమన్నారంటే..చీరాలలోని ప్రజావేదిక సభ నుంచి వివిధ విభాగాల పనితీరుపై పీపీపీ(పబ్లిక్ పాజిటివ్ పర్‌సెప్షన్) సర్వే వివరాలను సీఎం చంద్రబాబు వెల్లడించారు. బాపట్ల జిల్లా మైనింగ్ శాఖ పనితీరు 11.12 శాతం మైన్‌సలో ఉంది. దీనిపై సదరు అధికారిని సీఎం వివరణ అడిగారు. 'ఏమన్నా సిండికేట్ నడుస్తుందా.. దొంగ వ్యాపారం జరుగుతోందా.. రూ.వేల కోట్ల ప్రభుత్వ ఆదాయం వదులుకుని ఉచిత ఇసుకను అందిస్తున్నాం. ప్రజల్లో ఇంత నెగిటివ్ ఉంటే ఎలా?' అని సీఎం ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్ ఎందుకు చర్య తీసుకోవడం లేదో జవాబు చెప్పాలన్నా రు. మళ్లీ నెలలో సమీక్షిస్తానని, ఇదే పరిస్థితి ఉంటే తానే నేరు గా ఇసుక రీచ్ వద్దకు వెళ్లి చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సందేశం రాష్ట్రమంతా వెళ్లాలన్నారు. పీపీపీ సర్వేలో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్ల పనితీరు బాగోలేదని తేలింది. దీనిపై సదరు మహిళా అధికారిని సీఎం ప్రశ్నించారు. ఇదే స మయంలో సంబంధిత శాఖ మంత్రి సవిత వేదికపై ఉండడం తో... ఈ రోజే ఆ స్కూళ్లకు వెళ్లి పరిశీలించాలని మంత్రిని ఆదేశించారు. విద్యుత్ శాఖపై రిపోర్టు మైన్‌సలో ఉండడంతో అదే వేదికపై ఉన్న మంత్రి గొట్టిపాటితో కూడా సీఎం సరదాగా వ్యాఖ్యానిస్తూ.. మంచిగా పనిచేస్తే దండ వేస్తానని...లేకుంటే దండన తప్పదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా విభాగాల పనితీరుపై రిపోర్టు ఇచ్చిన సీఎం.. పనితీరు బాగోలేని శాఖల అధికారులతో ప్రజలకే వివరణ ఇప్పించారు. అధికారులయినా, తానయినా జనాన్ని మెప్పించాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు.



# పోరాటాల వేగుచుక్క.. ప్రజా యుద్ధనౌక



-ప్రజా గాయకుడు గద్దర్‌కు అశ్రునివాళి -ఘనంగా 3వ వర్ధంతి సంస్మరణ సభ

-గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

-ఉద్యమాల స్ఫూర్తి గద్దర్ ఆశయాలను కొనసాగిస్తాం

ప్రకాశ్ అంబేద్కర్ సహా ప్రముఖ మేధావులు, -కవులు, కళాకారులు

**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజా ఉద్యమాలకు తన గళాన్ని అంకితం చేసిన మహోన్నత ప్రజాకవి, ప్రజా గాయకుడు, పోరాటాల వేగుచుక్క, ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడో వర్ధంతిని పురస్కరించుకుని గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అత్యంత ఘనంగా సంస్మరణ సభ నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమం గద్దర్ సాహిత్య స్ఫూర్తిని, ఆయన ప్రజా ఉద్యమ వారసత్వాన్ని స్మరింపజేసే వేదికగా నిలిచింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి పెద్ద సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, కవులు, కళాకారులు, మేధావులు, రచయితలు, ప్రజాస్వామ్యవాదులు, సామాజిక ఉద్యమకారులు పాల్గొని గద్దర్‌కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనవడు, వంచిత్ బహుజన్ ఆఘాడి అధ్యక్షుడు ప్రకాశ్ యశ్వంత్ అంబేద్కర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సభలో ఏర్పాటు చేసిన గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజా యుద్ధనౌక గద్దర్ పుస్తకావిష్కరణను చేశారు. అందులో భాగంగా గద్దర్ జీవితం ప్రజల కోసమే అంకితమైందని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించడం మన బాధ్యత అని పలువురు పేర్కొన్నారు. అన్నల పాటలతో గద్దర్ సభను ఉర్రూతలూగించిన సంజీవ్, మందుల సామిల్ పాటలతో దుమ్ము రేపారు.



### సామాజిక మార్పు కోసం గద్దర్ చేసిన కృషి మరువలేం

ఈ సందర్భంగా ముఖ్య అతిథితులు ప్రకాశ్ అంబేద్కర్ మాట్లాడుతూ గద్దర్ కేవలం ఒక గాయకుడు మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమయోధుడని కొనియాడారు. ఆయన పాటలు ప్రజల్లో చైతన్యాన్ని రగిలించాయని, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడే ధైర్యాన్ని కల్పించాయని పేర్కొన్నారు. గద్దర్ వారసత్వాన్ని కాపాడుకోవడం అంటే ప్రజాస్వామ్య విలువలను బలపరచడమేనని అన్నారు. సభలో ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రజల కష్టాలను తన గానంతో ప్రపంచానికి వినిపించిన మహనీయుడు గద్దర్ అని అన్నారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం గద్దర్ చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు. మాజీ ప్రధాన సమాచార కమిషనర్, రాజ్యాంగ నిపుణుడు ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో గద్దర్ పాటలు కీలక పాత్ర పోషించాయని వివరించారు. గద్దర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ శాంతా సిన్హా స్వాగతోపన్యాసం చేస్తూ గద్దర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### ఉద్యమాల్లో ఆయన పాత్ర భావితరాలకు దిక్సూచి

మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ గద్దర్ సాహిత్యం తరతరాలకు స్ఫూర్తినిచ్చే ఉద్యమ చరిత్ర అని అన్నారు. గద్దర్ కుమారుడు సూర్యం తన తండ్రి జీవిత విశేషాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబ సభ్యుల తరపున సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బెల్లయ్య నాయక్‌తో పాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు గద్దర్ సేవలను స్మరించుకున్నారు. గౌరవ అతిథులుగా తెలంగాణ శాసనమండలి సభ్యుడు, ప్రముఖ కవి, ప్రజా గాయకుడు గోరటి వెంకన్న, గాయని మధుప్రియ, నల్లగొండ గద్దర్, వేపూరి సోమన్న, తొలి వెలుగు రఘు, రచ్చ రవి తదితరులు పాల్గొన్నారు. గద్దర్ ఆలపించిన విప్లవ గీతాలను ఆలపిస్తూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
ఆయన రచించిన పాటలు వినిపించగానే సభలో పాల్గొన్నవారు భావోద్వేగానికి లోనయ్యారు. పలువురు గద్దర్‌తో తమ అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ఆయన స్ఫూర్తిని కొనియాడారు.

### కోట్లాది మందిలో సామాజిక చైతన్యాన్ని తగిలించి వ్యక్తి

విద్యార్థి సంఘాల నాయకులు, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు మాట్లాడుతూ గద్దర్ తన పాటలతో కోట్లాది మందిలో సామాజిక చైతన్యాన్ని నింపారని, ప్రజల కష్టసుఖాలను తన గళంతో ప్రపంచానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. గద్దర్ సాహిత్యం, గానం, ప్రజా ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర భావితరాలకు దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.
సభ ముగింపులో గద్దర్ ఆశయాలను కొనసాగిస్తామని, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రజల కోసం జీవించి, ప్రజల కోసమే తన గళాన్ని అంకితం చేసిన గద్దర్ వంటి మహనీయులు భౌతికంగా దూరమైనా వారి ఆలోచనలు, సాహిత్యం, గానం, పోరాట స్ఫూర్తి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అభిప్రాయపడ్డారు. కోట్లాది మంది హృదయాల్లో చైతన్య జ్యోతిని వెలిగించిన ప్రజాకవి, ప్రజా గాయకుడు గద్దర్ పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని, ఆయన చూపిన పోరాట మార్గమే సామాజిక న్యాయం కోసం సాగుతున్న ఉద్యమాలకు









# హాస్టళ్లలో.. ఆంక్షలు తగవు

ప్రధాన కార్యదర్శి జి. వీరేంద్ర ప్రసాద్ హెచ్చరిక
సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలి
పిడిఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్
ఆధ్వర్యంలో సర్క్యులర్ ప్రతుల దహనం
రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా
ఉద్యమాలు తప్పవని హెచ్చరిక



**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 07,(రిపబ్లిక్ న్యూస్):**
సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఆంక్షలు తగవని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వీరేంద్ర ప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధుల ప్రవేశాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించు కోవాలని కార్యదర్శి వీరేంద్ర డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిర్ణయం ప్రజాస్వామ్య విలువలకు, భావ ప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధమని ఆయన విమర్శించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పిడిఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో సర్క్యులర్ ప్రతులను దహనం చేస్తూ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీఎం సిద్ధు, విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆంక్షలు విధించడం సమస్యలను దాచిపెట్టే ప్రయత్నమే**
ఈ సందర్భంగా జి. వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అనేక సమస్యల మధ్య విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని అన్నారు. కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో విద్యార్థి సంఘాలు, మీడియా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అలాంటి సంస్థలను హాస్టళ్లలోకి రానివ్వకుండా ఆంక్షలు విధించడం సమస్యలను దాచిపెట్టే ప్రయత్నమేనని ఆరోపించారు.
హాస్టళ్లలో నాసిరకం భోజనం, తాగునీటి సమస్య, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు, పాడైన ఫ్యాన్లు, కిటికీలు, తగిన పడకలు లేకపోవడం, భవనాల దుస్థితి వంటి సమస్యలు నేటికీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ సమస్యలను అధికారులకు చెప్పినా సరైన స్పందన ఉండడం లేదని, వార్డెన్లు కూడా ఉన్నతాధికారుల ఒత్తిడితో బహిరంగంగా మాట్లాడలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు.

**నిషేధ బోర్డులు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య విరిద్ధం**
గతంలో విద్యార్థి సంఘాలు, మీడియా నిరంతరం హాస్టళ్లను సందర్శించి సమస్యలను వెలుగులోకి తీసుకురావడం వల్లే అనేక చోట్ల బాత్రూములు నిర్మించడం, మెనూ అమలు చేయడం, నాసిరకం బియ్యాన్ని నిలిపివేయడం, మౌలిక వసతులు మెరుగుపరచడం వంటి చర్యలు ప్రభుత్వాలు చేపట్టాయని గుర్తు చేశారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని బయటకు చెప్పే వారిపైనే ఆంక్షలు విధించడం బాధాకరమన్నారు. ప్రతి హాస్టల్ వద్ద విద్యార్థి సంఘాలు, మీడియా ప్రతినిధులు ప్రవేశించరాదంటూ బోర్డులు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. అదే విధంగా హాస్టల్‌లో ఉన్న సదుపాయాల వివరాలు, మెనూ అమలు స్థితి, పరిశుభ్రత, తాగునీటి పరిస్థితి, విద్యార్థులకు అందుతున్న సేవలపై కూడా బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

**విద్యార్థుల సమస్యలు అణచివేతతో పరిష్కారం కాదు**
రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మెనూను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని, ఒక్కో విద్యార్థికి అవసరమైన మెస్ వ్యయం సుమారు రూ.3,000 వరకు ఉన్నప్పటికీ కేవలం రూ.1,600 మాత్రమే కేటాయిస్తున్నారని ఆరోపించారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం సాధ్యం కావడం లేదన్నారు. తగిన నిధులు విడుదల చేసి పోషకాహారం అందిస్తేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువులో రాణించగలరని తెలిపారు.
విద్యార్థుల సమస్యలను అణచివేయడం కాకుండా వాటిని పరిష్కరించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. వివాదాస్పద సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేసి విద్యార్థి సంఘాలు, మీడియాకు హాస్టళ్లలో ప్రవేశానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లావ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేసి రాష్ట్రస్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

# హాకీ పోటీల్లో చియ్యేడు విద్యార్థుల సత్తా

బాలుర జట్టు విజేత.. బాలికల జట్టు రన్నరప్‌గా ప్రతిభ
విజేతలకు మెడల్స్, హాకీ స్టిక్స్, క్రీడా కిట్లు అందజేత





**అనంతపురం స్పోర్ట్స్, ఆగస్టు 07,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన అనంతపురం ఛాంపియన్‌షిప్2026 అనంతపురం నియోజకవర్గ స్థాయి హాకీ పోటీల్లో చియ్యేడు ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో బాలుర జట్టు ప్రత్యర్థులపై సత్తా చాటి నియోజకవర్గ విజేతగా నిలిచింది. అదే సమయంలో బాలికల జట్టు కూడా చివరి వరకు పోరాడి రన్నరప్‌గా నిలిచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. విజేతలు, రన్నరప్ జట్లకు నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో మెడల్స్ అందజేసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ విజేతగా నిలిచిన బాలుర జట్టుకు ప్రత్యేక ప్రోత్సాహకంగా హాకీ స్టిక్స్ అందజేయడంతో పాటు క్రీడా కిట్లను కూడా పంపిణీ చేశారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అధికారులు అభినందిస్తూ, జిల్లా స్థాయి పోటీల్లో కూడా ఇదే జోష్‌తో రాణించాలని ఆకాంక్షించారు.

**విద్యార్థుల క్రీడలతో గ్రామీణ వికాసం పెంపొందిస్తుంది**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ విజేత జట్లకు క్రీడా సామగ్రిని అందజేయడం అభినందనీయమని విద్యార్థులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో విజయం సాధించిన జట్లకు హాకీ స్టిక్స్, క్రీడా కిట్లు అందించడంపై జిల్లా కలెక్టర్‌కు క్రీడాకారులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ప్రోత్సాహం గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని మరింత పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు. పోటీల నిర్వహణలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తబిత పీడీ కీలక పాత్ర పోషించారు. పీడీలు వేణుగోపాల్, నల్లప్ప, కుమార్, జానకి, విజయశ్రీ, నసీరా సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. పోటీల సందర్భంగా క్రీడా నియమాలను పాటిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన క్రమశిక్షణను అధికారులు ప్రశంసించారు.
విద్యార్థుల విజయంతో చియ్యేడు ఉన్నత పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. పాఠశాల పీడీ వేణుగోపాల్ క్రీడాకారులను అభినందిస్తూ, నిరంతర సాధనతో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లోనూ రాణించాలని సూచించారు.

**విద్యార్థులు సాధించిన విజయం గ్రామానికి ప్రత్యేక గుర్తింపు**
ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమన్నారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చియ్యేడు పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయం గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు
అనంతరం రానున్న జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో విజయపథంలో కొనసాగాలని ఆకాంక్షించారు.

# శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆధునిక ఫార్మాస్యూటికల్ విశ్లేషణ పరికరాలపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ






**నంద్యాల, ప్రతినిధి,ఆగస్టు 7(ప్రజా రిపబ్లిక్ న్యూస్). స్థానిక** శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (అటానమస్) నంద్యాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల, కర్నూలుకు చెందిన బి.ఎస్సి. మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ మరియు జువాలజీ విద్యార్థుల కోసం రెండు రోజుల “మోడర్న్ స్పెక్ట్రోస్కోపిక్, క్రోమాటోగ్రాఫిక్ అండ్ ఫార్మాస్యూటికల్ అనలిటికల్ టెక్నిక్స్“ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంఘనంగా నిర్వహించారు.కార్యక్రమాన్ని శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. సి. మధుసూదన చెట్టి గారు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం సైద్ధాంతిక పరిజ్ఞానంతోనే కాకుండా ఆధునిక ప్రయోగశాల పరికరాలపై ప్రత్యక్ష అవగాహన, నైపుణ్యాలు కూడా కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించి, ఉన్నత విద్యతో పాటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను విస్తృతం చేస్తాయని తెలిపారు.సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి కె. వాసవి మాట్లాడుతూ, తమ విద్యార్థులకు అత్యాధునిక ప్రయోగశాల పరికరాలపై ప్రత్యక్ష శిక్షణ అందించే అవకాశం కల్పించిన శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ విభాగాధిపతి డా. ఎల్. శివ శంకర్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించి, ఆధునిక విశ్లేషణ పద్ధతులు, ఔషధ నాణ్యత నియంత్రణలో స్పెక్ట్రోస్కోపిక్ మరియు క్రోమాటోగ్రాఫిక్ సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించారు.

ఫార్మాస్యూటిక్స్ విభాగాధిపతి మరియు స్కిల్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. ఎ.వి. బద్రీనాథ్ కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించి, శిక్షణ లక్ష్యాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే అంశాలను వివరించారు.

రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అధ్యాపకులు విద్యార్థులకు అత్యాధునిక ప్రయోగశాల పరికరాలైన యూవీ-విజిబుల్ స్పెక్ట్రోఫోటోమీటర్, ఎఫ్‌టీఐఆర్ స్పెక్ట్రోమీటర్, ఫ్లోరోమీటర్, హై పెర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమాటోగ్రఫీ ఫ్లేమ్ ఫోటోమీటర్, పీహెచ్ మీటర్, రోటరీ ఎవాపరేటర్, కూలింగ్ సెంట్రిఫ్యూజ్, స్టెబిలిటీ టెస్టింగ్ చాంబర్, మెల్టింగ్ పాయింట్ అపారేటస్, లయోఫిలైజర్, ఫ్రాంజ్ డిఫ్యూషన్ సెల్, టాబ్లెట్ డిస్సల్యూషన్ టెస్ట్ అపారేటస్, టాబ్లెట్ డిస్‌ఇంటిగ్రేషన్ టెస్ట్ అపారేటస్ మరియు టాబ్లెట్ హార్డ్‌నెస్ టెస్టర్ వంటి పరికరాల పనితీరు, ఉపయోగాలు, ఔషధ విశ్లేషణలో వాటి ప్రాముఖ్యతపై హ్యాండ్స్‌ఆన్ ట్రైనింగ్ అందించారు.

విద్యార్థులు స్వయంగా పరికరాలను నిర్వహిస్తూ ప్రయోగాలు చేయడం ద్వారా విశ్లేషణా పద్ధతులను నేర్చుకున్నారు. ప్రతి పరికరం యొక్క పనితీరు, నమూనాల విశ్లేషణ విధానం, డేటా విశ్లేషణ, ఔషధ నాణ్యత నియంత్రణలో వాటి వినియోగంపై నిపుణులైన అధ్యాపకులు సవివరంగా వివరణ అందించారు.

శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు తమకు అత్యంత ఉపయోగకరంగా ఉందని, పరిశ్రమలు మరియు ఉన్నత విద్యలో అవసరమయ్యే ఆధునిక విశ్లేషణ నైపుణ్యాలను ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

వారికి శిక్షణ ధృవపత్రాలు అందజేసి, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అధ్యాపకులు, స్కిల్ డెవలప్‌మెంట్ సెల్ సభ్యులు, సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో బి.ఎస్సి. విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార పాదయాత్రలు.

## -కామ్రేడ్ హరినాథ్ రెడ్డి.






**రైల్వే కోడూరు ఆగస్టు 7 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మండలం కోడూరు పట్టణంలో బిజెపి విధానాలనునిరసిస్తూ ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ పాదయాత్ర సాగుతుందన్నారు సెప్టెంబర్ 1న జరుగు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో

శుక్రవారం రైల్వే కోడూరు టోల్గేట్ వైఎస్ఆర్ సర్కిల్ నుండి. పాత బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ వరకు ప్రచార పాద యాత్ర జరిగినదని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాథ్ రెడ్డి అన్నారు ఆయన ప్రసంగించిన అనంతరం కూరగాయలు మార్కెట్ సందులో పాత బజార్ వరకు పాదయాత్ర కొనసాగించి అక్కడే ముగించడం జరిగినది,

ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డిమాట్లాడుతూ

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లధానం వెలికితీత, దేశీయత, మేక్ ఇండియా, జన్ధన్ యోజన, ధరల స్థిరీకరణ నిధి , సమగ్రాభివృద్ధి వంటి ఎన్నికల వాగ్దానాలు అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయినా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన బిజెపి సర్కార్ ప్రజలో ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో భావం పేరుతో భాష పేరుతో వైశ్యమ్మ రాజకీయాలకు పాల్పడుతూ దేవుడి పేరుతో దేశభక్తి పేరుతో రాజకీయ లబ్ధికి వాడుకుంటూ సిబిఐ ఈడి లాంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ఇటు ఎన్నికల కమిషన్ ను, అటో న్యాయస్థానాలను కూడా ప్రభావితం చేస్తూ బిజెపి ఇతర రాష్ట్రాలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ భారత రాజ్యాంగానికి తూర్పు పొడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, నిరంకుశ పాలనకు నిస్సిగ్గుగా ప్రకటిస్తోందని వారు విమర్శించారు.

సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నమ్మబలికిన నరేంద్ర మోడీ ప్రతి ఏటా విత్తనాలు ఎరువులు పురుగుమందులు పెట్టుబడుల భారాన్ని పెంచుతూ రాయితీలను కుదిస్తూ కనీస మద్దతు ధరపై కనికరం చూపకుండా, గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించకుండా, అతివృష్టి అనావృష్టితో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణ విముక్తుల్ని చేయడానికి ససేమిరా అంటూ సాగు చట్టాల పేరుతో వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి రైతులను కట్టు బానిసలుగా మార్చాలని చూస్తున్నారన్నారు. స్వాతంత్రానికి పూర్వం నుండి శ్రమజీవుల రక్త మాంసాలతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కటొక్కటిగా తెగ నమ్ముతూ కార్మిక చట్టాలను సమూలంగా మార్పులు చేసి శ్రమదోపిడీకి ద్వారాలు తెరిచారన్నారు.

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కేతారి రాధాకృష్ణ మాట్లాడుతూ

విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించకుండా ఒక పక్కా ప్రణాళికతో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, కార్పొరేటు సంస్థలపై ఆధారపడే స్థితికి తీసుకొచ్చారన్నారు,యూనివర్సిటీలకు నిధులు నియామకాలు చేపట్టకుండా రాష్ట్రాలకు ఉన్న హక్కులు అవకాశాలను కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి తెచ్చి ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని ఎక్కించాలన్న చూస్తున్నారన్నారు.

వరుస పేపర్ లీకేజీలతో ప్రభుత్వ మీద నమ్మకం కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారని, లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిని అరికట్టడంలో విఫలమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలన్న ప్రజల డిమాండ్ ను పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలకు సమాధి కడుతుందన్నారు.

సిపిఐ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. ఏఐటియుసి రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎం గంగాధర్

దాసరి జయచంద్ర. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఎం జయరామయ్య. ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి

అంగన్వాడి రాష్ట్ర నాయకులు ఎన్ సరోజినమ్మ. రైల్వే కోడూరు మండల పార్టీ కార్యదర్శి దార్ల రాజశేఖర్. ఓబులవారిపల్లి మండల పార్టీ కార్యదర్శి చింతలపూ రి నాగమ్మ. పెనగలూరు మండల పార్టీ కార్యదర్శి గానిగిపెంట ఆదినారాయణ ఆశ వర్కర్స్ యూనియన్ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి రత్నమ్మ. డి హెచ్ పి ఎస్ కోడూరు ఏరియా కార్యదర్శి కటారి గోపాల్. పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు శివరామకృష్ణదేవరా.కోడూరు మండల సహాయ కార్యదర్శి గంగాపూర్ తేజ్ కుమార్. పెనగలూరు మండల సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మి నారాయణ. తెనాలి రేవూరి శంకరయ్య. శివశంకర్.చిట్వేలి మండలం సిపిఐ నాయకులు తిప్పన ప్రసాద్. సామా గంగయ్య. ఈ కార్యక్రమానికి 250 మంది కార్యకర్తలు పాల్గొని ఎర్రజెండాలతో కదం తొక్కి పాదయాత్రను జయప్రదం చేయడం జరిగినది.

# పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వా లక్ష్యం

## ముక్కా రూపానంద రెడ్డి.





**రైల్వే కోడూరు ఆగస్టు 7 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మండలం రాఘవరాజపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా నిలిచిన ప్రజా దర్బార్, ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాదర్బాలలో ఆయన మాట్లాడుతూ పారదర్శక పాలన కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు రైతులు స్థానిక సమస్యలతో వినతి పత్రాలను కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి అందుకున్నారు,

నియోజకవర్గంలోని పలు గ్రామాలు, మండలాల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సరఫరా, గ్రామీణ రహదారుల అభివృద్ధి, పెన్షన్ మంజూరు, రెవెన్యూ మరియు భూ సంబంధిత సమస్యలు, విద్యుత్, మౌలిక సదుపాయాలపై పలు వినతిపత్రాలను అందజేశారు.

ప్రతి అర్జీని ఓపికగా పరిశీలించిన ముక్కా రూపానంద రెడ్డి సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, వారి సమస్యలను ఒకే వేదికపై స్వీకరించి వేగంగా పరిష్కరించే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.

కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ తొలి కర్తవ్యమని ముక్కా రూపానంద రెడ్డి స్పష్టం చేశారు, అనంతరం ఓబులవారిపల్లి మండలం బొమ్మవరం టిడిపి సీనియర్ నాయకుడు ఉమ్మల రాజు పిచ్చి రాజు గ్రామంలోని రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు సమస్యలను ప్రజా దర్బార్లో రూపానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన



సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చించి సత్వరమే పరిష్కారం చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ రోజు రిలే నిరాహారదీక్ష.





**ఆళ్లగడ్డ ఆగస్టు 7రిపబ్లిక్ న్యూస్** స్థానిక మండల కేంద్రం శిరివెళ్ళలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రెండవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టిన డీఎస్సీ అభ్యర్థులు, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు, యువజన విభాగం నాయకులు,మరియు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు ఈ సందర్భంగా గంగుల బ్రిజేంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా మరిచిపోయారు. ఉద్యోగాలు రాక, నిరుద్యోగ భృతి అందక లక్షలాది మంది యువత తీవ్ర నిరాశలో ఉన్నారు. డీఎస్సీలో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ చేయాలని గంగుల బ్రిజేంద్రారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం దీక్షలో కూర్చున్న విద్యార్థులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమి శీప చేసిన మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి.

# స్వర్ణంద్రాపై శిక్షణ కార్యక్రమం :ఎంపీడీఓ






**ఆళ్లగడ్డ ఆగస్టు 7 రిపబ్లిక్ న్యూస్ :**ఆళ్లగడ్డ లోని మండల ప్రజా పరిషద్ కార్యాలయం లో స్వర్ణంద్రా కన్వీనర్ అయిన ఎంపీడీఓ ఆధ్వర్యంలో తాలుక స్థాయిలోని మండలం స్థాయి అధికారులందరికి స్వర్ణంద్రా ఏ2047 విజన్ పైన సెక్టార్ వైజ్ గ్రోత్ అపార్చ్యుటూనిటీస్ తదితర వాటిపైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ శిక్షణను అవిలారెడ్డి,కృష్ణ పాలక్ దేశాయ్ రహీస్ వారు ఇవ్వడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెహలె ఇండియా ఫౌండేషన్ వారు నియిజకవర్గ మరియు మండల స్థాయి అధికారులకు స్వర్ణంధ్రపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ స్థాయి మరియు మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు.

# ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.





**ఆళ్లగడ్డ ఆగస్టు 7 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ పట్టణం లోని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ నివాసం లో శుక్రవారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది గ్రీవెన్స్ కు హాజరైన ప్రజలను ఎమ్మెల్యే అప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు వింటూ వారి కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొన్నారు గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, ముఖ్యంగా ఎక్కువ మంది అర్జీ దారులు వృద్ధాప్య పెన్షన్లు, ఇల్లు, ఇంటి స్థలాలు, కావాలని దరఖాస్తు పత్రాలు ఇవ్వడం జరిగింది, ఇవన్నీ పరిశీలించి కచ్చితంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరలోనే ఏర్పాటు చేస్తామని వారికీ హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.ప్రజలు ఇచ్చిన సమస్యలను ప్రతి ఒక్కటి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని, ప్రజలందరికీ సమస్యలు లేకుండా చూసుకుంటామని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

# 1,50,000విలువగల లాకర్ విరాళం



**ఆళ్లగడ్డ ఆగస్టు 7రిపబ్లిక్ న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి దివంగత రిటైర్డ్ మేనేజర్ ఆర్. లక్ష్మీ నారాయణను జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు రూ.1,50,000 విరాళంగా అందజేశారు.దివంగత ఆర్. లక్ష్మీ నారాయణ ఆలయ మేనేజర్‌గా పనిచేసి ఆలయ అభివృద్ధి కి,కృషి చేశారు విధి నిర్వహణలో ఆలయ అభివృద్ధికి తనవంతు సేవలు అందించారు. ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆయన కుమారులు, అహోబిలం మఠం మాజీ సి .ఏ. ఓ వి.ఎల్.ఎన్. రామానుజన్, మరియు ఆలయ సీనియర్ సౌమ్య నారాయణన్, అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి సుమారు రూ.1.50 లక్షల లాకర్ ను విరాళశీగా అహోబిలం ఆలయానికి అందించారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, అధికారులు దాత కుటుంబ సభ్యులను అభినందించారు. భక్తి, సేవాభావంతో ఆలయానికి విరాళం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

# తాట్లవాయిలో జీయర్ స్వామివారి 70,వ తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర...లో సర్పంచ్, ఉపసర్పంచ్ ఆకుల మల్లేశం, నారాయణ...






**రాయికల్ మండలం ఆగస్టు,07( రిపబ్లిక్ న్యూస్)**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “శ్రీరామ హృదయ కలశ యాత్ర శ్రీరామ పాదయాత్ర“ జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలోని శ్రీరామచంద్ర స్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ అర్చకులు చిలుకమర్రి శ్యామ్ సందర్ ఆచార్యకు కలశాన్ని అందజేశారు. గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉపసర్పంచ్ మారుపాక నారాయణ, భక్తులు గ్రామపంచాయతీ నుండి ఆలయం వరకు శ్రీరామ హృదయ కలశం, చిన్న జీయర్ స్వామివారి చిత్రపటాన్ని “జై శ్రీరామ్“ నామస్మరణలతో కలశాన్ని ఆలయానికి తీసుకెళ్లగా, ఆలయ అర్చకులు శ్యామసుందరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులచే శ్రీరామ అనిపించుకుంటూ అక్షింతలు కలశంలో వేయించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూలై 29 నుంచి అక్టోబర్ 26 వరకు 90 రోజులపాటు ప్రతి గ్రామంలో శ్రీరామ పాదయాత్ర, ఇంటింటి సత్సంగం, విష్ణుసహస్రనామ పారాయణం, శ్రీరామ నామసంకీర్తనం నిర్వహించి ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమన్నారు. దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, భారత్ విశ్వగురువుగా ఎదగాలని, ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణతో పాటు దేశద్రోహ, తీవ్రవాద, విదేశీ శక్తుల కుట్రలు భగ్నం కావాలని ఈ యాత్ర సాగుతోందన్నారు. మండలంలోని గ్రామాల కలశాలను హైదరాబాద్‌లో జీయర్ స్వామివారి సప్తతి మహోత్సవాల్లో సాకేత శ్రీరాముడికి 1008 శ్రీరామ హృదయ కలశాలతో జరిగే మహాభిషేకంలో సమర్పిస్తామని తెలిపారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888
శనివారం 8 ఆగస్టు 2026

## ఇంతియాజ్ బాషా మృతి బాధాకరం: మంత్రి టీజీ భరత్

### బాధ్యులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 7)**
కర్నూలు: తెలుగుదేశం పార్టీ నాయకుడు ఇంతియాజ్ బాషా దారుణ హత్యకు గురికావడంపై రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అర్ధరాత్రి జరిగిన ఈ హత్యతో ప్రశాంతంగా ఉన్న కర్నూలు ప్రజలు భయాందోళనలకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంతియాజ్ బాషా హత్యకు కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైసీపీ నేతలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శక్తి యాప్‌తో మహిళలు, విద్యార్థినులకు భద్రత

### అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసుల సహాయం పొందండి..

### కర్నూలు మహిళా పోలీసుల అవగాహన





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 7)** మహిళలు, విద్యార్థినులు తమ భద్రత కోసం శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు పోలీసులు సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు మహిళా పీఎస్ డీఎస్పీ ఎం. ఉపేంద్ర బాబు పర్యవేక్షణలో జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా కర్నూలు టౌన్ పరిధిలోని గవర్నమెంట్ టౌన్ మోడల్ హైస్కూల్లో విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కర్నూలు మహిళా పీఎస్ డి. మస్తాన్ వలి మాట్లాడుతూ.. ఆపత్కాలంలో మహిళలు, విద్యార్థినులకు శక్తి యాప్ రక్షణగా నిలుస్తుందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111కు కాల్ లేదా మెసేజ్ చేస్తే పోలీసులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. ప్రతి మహిళ, విద్యార్థిని తమ మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో 112, మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని వివరించారు.మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో మోసాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ప్రభావం, శక్తి యాప్ వినియోగం, శక్తి (ఎస్ఓఎస్) బటన్ ద్వారా ఫిర్యాదు చేసే విధానంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో జిల్లా శక్తి టీం సభ్యులు హెడ్ కానిస్టేబుళ్లు ఎం. మహబూబ్ ఖాన్, సి. విజయభాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు దూరంగా ఉండాలి..

### విద్యార్థినులకు సీఐ రామారావు సూచన





**గుత్తి, ఆగస్టు 7:( రిపబ్లిక్ న్యూస్)** మహిళలు, బాలికలపై పెరుగుతున్న నేరాల నేపథ్యంలో విద్యార్థినులు చట్టాలపై అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని సీఐ రామారావు సూచించారు. గుత్తి పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోక్సో చట్టం ఉద్దేశ్యం, బాలల రక్షణకు అందులోని నిబంధనలను వివరించి, వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను లేదా సంబంధిత అధికారులను ఆశ్రయించాలని సూచించారు.

ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ తెలియజేయవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను వివరించి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ నియమాల ప్రాధాన్యాన్ని వివరించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం, రోడ్డు దాటేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థినులకు సూచించారు.

చట్టాలపై అవగాహన, అప్రమత్తతతోనే నేరాలను అరికట్టవచ్చని సీఐ రామారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వాతి, రేవతి,నాగలక్ష్మి,ఉపాధ్యాయునులు విద్యార్థునులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం- నివారణ కార్యాచరణ ప్రణాళిక




**గుత్తి, ఆగస్టు 7: (రిపబ్లిక్ న్యూస్)**వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల సాగులో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గుత్తి వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. గుత్తి మండలం తొండపాడు గ్రామ పంటపొలంలో శుక్రవారం నిర్వహించిన 'రైతన్న మీ కోసంఎల్‌నినో ప్రభావం-నివారణ కార్యాచరణ ప్రణాళిక' అవగాహన కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ సహాయ సంచాలకుడు (ఏడీఏ) వెంకటరాముడు, వ్యవసాయ అధికారి ముస్తాక్ అహ్మద్ రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ వెంకటరాముడు మాట్లాడుతూ, ఈ ఏడాది వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నందున రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున పంటల ఎంపిక నుంచి సాగు విధానాల వరకు శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలని తెలిపారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎండను తట్టుకునే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, నీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగు పద్ధతులను వినియోగించాలని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని పాటించడం ద్వారా నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు.వ్యవసాయ శాఖ ఎప్పటికప్పుడు అందిస్తున్న వాతావరణ సూచనలు, సాంకేతిక సలహాలను రైతులు తప్పనిసరిగా పాటించాలని, పంట బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంటల సాగుకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు.కార్యక్రమంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రతినిధి సురేంద్ర, వీఏఏ అఫ్రీన్, ఎంపీఈఓ ఓబుళకృష్ణతో పాటు రైతులు పాల్గొన్నారు.

# చేనేతకు స్వర్ణయుగం తీసుకొచ్చిన నాయకుడు వైయస్ జగన్

### చేనేత కార్మికుల సంక్షేమమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం: బుట్టా రేణుక

### కర్నూలులో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 7)**
12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా కేంద్రంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక కార్యాలయంలో చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత రంగ ప్రముఖులు, సంఘాల ప్రతినిధులు, మాస్టర్ వీవర్లు, చేనేత కార్మికులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా చేనేత రంగానికి విశేష సేవలందిస్తున్న ప్రముఖులను శాలువాలతో సన్మానించారు. అనంతరం చేనేత రంగ ప్రాధాన్యం, కార్మికుల సంక్షేమం, పరిశ్రమ భవిష్యత్తు, ప్రభుత్వాల బాధ్యత వంటి అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ.. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, కళాత్మక వైభవానికి చేనేత రంగం ప్రతీకగా నిలుస్తోందన్నారు. చేనేత కార్మికుల శ్రమ, నైపుణ్యం వల్లే భారతీయ చేనేతకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వ విధానాల్లో కీలక అంశంగా తీసుకుని పలు నిర్ణయాలు అమలు చేసిందని బుట్టా రేణుక గుర్తు చేశారు. చేనేత కుటుంబాల ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి, ఉపాధి భద్రత, చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహం, సంక్షేమ కార్యక్రమాల అమలుతో చేనేత రంగానికి స్వర్ణయుగాన్ని తీసుకొచ్చారని అన్నారు. చేనేత కార్మికులు ఆర్థికంగా, సామాజికంగా గౌరవప్రదమైన జీవితం గడిపేలా వైయస్ జగన్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం చేనేత వస్త్రాలను వినియోగించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ.. చేనేత కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, భారతీయ సంస్కృతికి జీవం పోసే మహోన్నత సంప్రదాయమని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు చేనేత రంగం వెన్నెముకగా నిలుస్తోందన్నారు. కార్మికుల శ్రమకు తగిన గౌరవం, గిట్టుబాటు ధర, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ సహకారం లభించినప్పుడే రంగం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ.. వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేనేత కార్మికుల సంక్షేమాన్ని కేవలం హామీలకే పరిమితం చేయకుండా కార్యరూపంలో చూపించిన నాయకుడని అన్నారు. చేనేత కుటుంబాలు ఆర్థికంగా బలపడేందుకు, జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహం లభించేలా తమ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. చేనేతను ప్రోత్సహించడం అంటే దేశ సంస్కృతిని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కాపాడటమేనని అన్నారు. యువత స్వదేశీ చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా చేనేత రంగ ప్రముఖులు మాట్లాడుతూ.. భారతీయ చేనేతకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖ్యాతిని మరింత పెంచేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, చేనేత కార్మికుల సంక్షేమానికి దీర్ఘకాలిక విధానాలు అమలు చేయాలని కోరారు.

అనంతరం బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ, బుట్టా ప్రతుల్ కలిసి చేనేత రంగ ప్రముఖులు, మాస్టర్ వీవర్లు, చేనేత కార్మికులను ఘనంగా సన్మానించి 12వ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, చేనేత సంఘాల ప్రతినిధులు, మాస్టర్ వీవర్లు, చేనేత కార్మికులు, మహిళలు, యువత, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కర్నూలు నగరపాలక సంస్థ భరోసా

### రెండేళ్ల పెండింగ్‌కు తెర.. 1,055 మంది పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, ఆయిల్‌ల పంపిణీ

### రూ.72 లక్షలతో వ్యక్తిగత పరిశుభ్రత సామగ్రి.. వేతన ఖాతాల మార్పుతో ఉద్యోగులకు భారీ ప్రమాద బీమా ప్రయోజనాలు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 7)**
నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి నగరపాలక సంస్థ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సబ్బులు, ఆయిల్‌ల పంపిణీకి సి. క్యాంపులోని 9వ శానిటేషన్ డివిజన్ కార్యాలయంలో శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రత తమకు ఎంతో ముఖ్యమన్నారు. గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సబ్బులు, ఆయిల్‌లు, రెయిన్‌కోట్లు, గ్లౌజులు, ఏప్రాన్లు, యూనిఫాంలు, టవల్స్, చెప్పులు, చీరలు తదితర సంక్షేమ సామగ్రి పంపిణీపై దృష్టి సారించి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే సబ్బులు, ఆయిల్ మినహా మిగిలిన సామగ్రిని పంపిణీ చేశామని, ప్రస్తుతం సబ్బులు, ఆయిల్‌ల పంపిణీతో రెండేళ్ల పెండింగ్‌కు పూర్తిగా తెరపడిందన్నారు.

**1,055 మంది కార్మికుల కోసం రూ.72 లక్షలు**

గత రెండేళ్లకు సంబంధించిన సబ్బులు, ఆయిల్‌ల కొనుగోలుకు రూ.72 లక్షలు ఖర్చు చేసినట్లు కమిషనర్ తెలిపారు. 1,055 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఇవి అందనున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యక్తిగత పరిశుభ్రత కిట్లను కూడా త్వరలో పంపిణీ చేస్తామని వెల్లడించారు.

కార్మికుల పనితీరును మరింత సమర్థవంతం చేసేందుకు సుమారు రూ.1.50 కోట్లతో 4 వేల చెత్త బిన్లు, 88 వీల్‌బారోలు, బొంగు రేకులు, సలికలు, పారలు తదితర పారిశుద్ధ్య పనిముట్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

**వేతన ఖాతాల మార్పుతో బీమా ప్రయోజనాలు**

విధి నిర్వహణలో ఉద్యోగులు ప్రమాదాలకు గురైనప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు యాక్సిస్ బ్యాంకు ద్వారా ప్రమాద బీమా ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న వేతన ఖాతాల మార్పు ప్రక్రియను పూర్తి చేశామని, ఆప్కాస్ ఉద్యోగులతో పాటు నగరపాలక సంస్థలోని అర్హులైన ఉద్యోగుల వేతన ఖాతాలను యాక్సిస్ బ్యాంకుకు మార్చినట్లు పేర్కొన్నారు. యాక్సిస్ బ్యాంకు ద్వారా వేతనం పొందుతున్న ఉద్యోగి ప్రమాదవశాత్తు మరణిస్తే రెగ్యులర్ ఉద్యోగి కుటుంబానికి రూ.1 కోటి, ఆప్కాస్ ఉద్యోగి కుటుంబానికి రూ.20 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. సాధారణ మరణం సంభవించినప్పుడు రెగ్యులర్ ఉద్యోగి కుటుంబానికి రూ.20 లక్షలు, ఆప్కాస్ ఉద్యోగి కుటుంబానికి రూ.2 లక్షల బీమా సౌకర్యం లభిస్తుందని వివరించారు.

అదనంగా ఏడాదికి రూ.2,499 ప్రీమియంతో రూ.3 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ప్రమాద బీమా పొందే అవకాశం ఉందని, ఏడాదికి రూ.6,000 ప్రీమియం చెల్లిస్తే కుటుంబ సభ్యులందరికీ రూ.3 లక్షల వరకు వైద్య చికిత్స సదుపాయం పొందవచ్చని తెలిపారు.

అంతకుముందు కమిషనర్ కొండారెడ్డి బురుజు ఉద్యానవనం, జిల్లా పరిషత్ కార్యాలయం, మారుతి నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ రమేష్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తాం

### జీఐ ట్యాగ్, టెక్స్‌టైల్ పార్క్‌తో చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం

### అర్హులైన చేనేత కుటుంబాలకు 'నేతన్న సేవలో' పథకం కింద రూ.25 వేల సాయం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి, ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి




**ఎమ్మిగనూరు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 7)**
చేనేత కార్మికుల సంక్షేమం, సంప్రదాయ చేనేత పరిరక్షణ, మార్కెట్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి తెలిపారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చేనేత ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చేనేత కేవలం ఒక వృత్తి కాదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయం, సృజనాత్మకత, నైపుణ్యం, స్థిరమైన జీవన విధానానికి ప్రతీక అని అన్నారు. 1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చేనేత వస్త్రం వెనుక నేతన్నల శ్రమ, సహనం, కళాత్మకత దాగి ఉంటుందని పేర్కొన్నారు.చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కలెక్టర్ వివరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా జిల్లాలో 3,145 చేనేత కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, పవర్‌లూమ్ యజమానులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. 2,707 మంది చేనేత కార్మికులకు నెలకు రూ.4,000 చొప్పున పెన్షన్ అందిస్తున్నామని, పీఎం ముద్ర పథకం కింద 232 మంది చేనేత కార్మికులకు రూ.1.68 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఆధునిక డిజైన్లు, వినూత్న ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారిస్తే చేనేత ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు మరింత పెరుగుతాయని కలెక్టర్ సూచించారు. ప్రముఖ వస్త్ర బ్రాండ్ 'తనేరా' ఇప్పటికే జిల్లాలోని చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని, గత ఆరు నుంచి ఏడు నెలల్లో సుమారు రూ.30 లక్షల విలువైన వస్త్రాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలకు భౌగోళిక గుర్తింపు (జీఐ) ధ్రువీకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. జీఐ గుర్తింపు లభించిన తర్వాత ఎమ్మిగనూరు చేనేతకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రత్యేక గుర్తింపు, అధిక డిమాండ్ లభించే అవకాశం ఉందన్నారు. బనవాసిలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, టిడ్కో హౌసింగ్ కాలనీ సమీపంలో సుమారు 80 సెంట్ల స్థలంలో వీవర్స్ శాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

**చేనేత కళాకారుల ఆదాయం పెంచడమే లక్ష్యం**

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. చేనేత కార్మికులను 'కార్మికులు'గా కాకుండా 'చేనేత కళాకారులు'గా గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మిగనూరు చేనేతకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పద్మశ్రీ మాచాని సోమప్ప ఎమ్మిగనూరు చేనేతకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అగ్గిపెట్టెలో ఇమిడేంత సన్నని చీరలను నేసే అపూర్వ నైపుణ్యం ఎమ్మిగనూరు నేతన్నల సొంతమని కొనియాడారు.బనవాసిలో ప్రతిపాదించిన 77 ఎకరాల ఎంఎస్ఎంఈ పార్కులో 22 ఎకరాలను టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు కేటాయించామని ఎమ్మెల్యే తెలిపారు. ఆధునిక మగ్గాలు, ఉత్పత్తి, ప్రాసెసింగ్, డిజైనింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ సదుపాయాలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

'నేతన్న సేవలో' పథకం కింద అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. చేనేత సహకార సంఘాలను బలోపేతం చేయడం, మార్కెటింగ్ అవకాశాలను విస్తరించడం, యువతను చేనేత రంగం వైపు ఆకర్షించేలా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వంటి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

అనంతరం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికుల స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూ.40 లక్షల రుణాల మంజూరుకు సంబంధించిన మెగా చెక్కును చేనేత కార్మికులకు అందజేశారు.కార్యక్రమంలో జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు, కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప, చేనేత కళాకారుడు నరసప్ప, బీజేపీ ఇన్‌చార్జ్ నరసింహులు, జనసేన ఇన్‌చార్జ్ రేఖ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, మాస్టర్ వీవర్స్, చేనేత కళాకారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 35 సీసీ కెమెరాలతో కాదంబరి టౌన్‌షిప్‌లో పటిష్ట నిఘా

**ప్రజల భాగస్వామ్యంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి -కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 7)**
నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అన్నారు. కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని బి. తాండ్రపాడు సమీపంలోని కాదంబరి టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన 35 సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణతో పాటు నేరాల దర్యాప్తును వేగవంతం చేయడంలో సీసీ కెమెరాల ద్వారా లభించే దృశ్యాలు కీలక ఆధారాలుగా నిలుస్తాయన్నారు. నేరస్తులను త్వరగా గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కర్నూలు జిల్లాలోని ప్రతి కాలనీ, అపార్ట్‌మెంట్, వ్యాపార సంస్థలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ప్రవేశనిష్క్రమణ మార్గాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, గొడవలు, మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన కేసుల దర్యాప్తులో సీసీ కెమెరాల దృశ్యాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరస్థుల్లో భయం ఏర్పడి, నేరాలకు పాల్పడే అవకాశాలు తగ్గుతాయని ఎస్పీ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా నేరాలను మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చన్నారు.
సమాజ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసులుప్రజల సమన్వయంతోనే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర, సీఐ కేశవరెడ్డి, కర్నూలు తాలూకా సీఐ తేజమూర్తి, కాదంబరి టౌన్‌షిప్ కాలనీ సెక్రటరీ మధుమోహన్, ప్రెసిడెంట్ కరుణాకర్ బాబు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే జైలుకే!

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష**




**నంద్యాల క్రైం, ఆగస్టు 7, (రిపబ్లిక్ న్యూస్):** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి నంద్యాల స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి శ్రీనివాస రెడ్డి శుక్రవారం ఏడు రోజుల సాధారణ కారాగార శిక్ష విధించారు. నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సిబ్బంది స్థానిక వై జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో అతని రక్తంలో 438.9 ఎం. జి/100 ఏం.ఎల్ ఆల్కహాల్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా నంద్యాల ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్‌తో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపకండి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడండి" అని ప్రజలకు సూచించారు.ం

# ట్రాఫిక్ నిబంధనలే ప్రాణ రక్షణ

**సన్‌రైజ్ జూనియర్ కళాశాలలో అవగాహన**



**రీపబ్లిక్ న్యూస్ నంద్యాల క్రైం ఆగస్టు 7:** నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆర్.జి. సుబ్రహ్మణ్యం సూచించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలు, నంద్యాల ఏఎస్పీ సుస్మిత సూచనల మేరకు నంద్యాల పట్టణంలోని సన్‌రైజ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, రహ్‌వీర్ పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో సహాయం అందించడం, అత్యవసర సేవలకు వెంటనే సమాచారం ఇవ్వడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని రహ్‌వీర్ పథకం గురించి వివరించారు.
కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంపై అవగాహనకు మోటారు వాహనాల ర్యాలీ

**కర్నూలులో న్యాయ సేవా సదన్ నుంచి కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ**

**వివాదాలను సామరస్యపూర్వకంగా, తక్కువ సమయంలో పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వం ఎంతో ప్రయోజనకరం**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 7)**
మధ్యవర్తిత్వం పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కర్నూలులో మోటారు వాహనాల ర్యాలీ నిర్వహించారు. సుప్రీంకోర్టు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు చేపట్టిన "3.0 మధ్యవర్తిత్వం" కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించారు. కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా మధ్యవర్తిత్వ సమన్వయకర్త బి. లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు యం. వెంకట హరినాథ్, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దిన్ ర్యాలీని ప్రారంభించారు. న్యాయ సేవా సదన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కొండారెడ్డి బురుజు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మధ్యవర్తులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, న్యాయ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను కోర్టు వెలుపల పరస్పర అంగీకారంతో సామరస్యపూర్వకంగా, తక్కువ సమయంలో పరిష్కరించుకోవచ్చని ప్రజలకు వివరించారు. కుటుంబ, సివిల్, వాణిజ్య తదితర అనేక రకాల వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వం సమర్థవంతమైన ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానంగా ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాల మధ్య సానుకూల సంబంధాలు కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజలు మధ్యవర్తిత్వ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని, కోర్టులపై పెరుగుతున్న వ్యాజ్యభారాన్ని తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా మధ్యవర్తులు ఉత్సాహంగా పాల్గొని మధ్యవర్తిత్వం ప్రాధాన్యతను ప్రజలకు చేరవేయడంలో తమ వంతు సహకారం అందించారు. జిల్లాలోని అన్ని కోర్టుల్లో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు మధ్యవర్తిత్వ వారోత్సవాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# సచివాలయ ఉద్యోగిని వేధిస్తున్నారని అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆవేదన

**- మహిళ అని కూడా చూడకుండా నానా దుర్భాషలు**

**ఉన్నది అధికారుల స్పందించి చర్యలు తీసుకోండి - అగ్రికల్చర్ అసిస్టెంట్ మేరీ**






**ఎమ్మిగనూరు , ఆగస్టు 7 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
నందవరం మండలం హాలహర్వి గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్ మేరీ తనను కొందరు వ్యక్తులు విధుల సమయంలో వేధింపులకు గురిచేస్తున్నారని విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, హాలహర్వి గ్రామానికి చెందిన నరసప్ప, ముగతి గ్రామానికి చెందిన తిమ్మప్ప అనే వ్యక్తులు మద్యం సేవించి సచివాలయానికి వచ్చి తనను అసభ్య పదజాలంతో దూషిస్తూ, విధుల నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. పలుమార్లు ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదని వాపోయారు. ఈ ఘటనపై పోలీసులు, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తనకు రక్షణ కల్పించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని మేరీ విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**శాఖల సమన్వయంతో వేగవంతమైన చర్యలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**





**ఎమ్మిగనూరు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 7)**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఒక్క నెలఒక నియోజకవర్గంనాలుగు పర్యటనలు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు.
ఎమ్మిగనూరు పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమస్యలు, 22-ఏ నిషేధిత జాబితా, రీ-సర్వే అనంతరం తలెత్తిన వివాదాలు, ఇనాం భూముల నమోదు, పట్టా భూముల సమస్యలు, భూ విస్తీర్ణ వ్యత్యాసాలు, గృహాల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, పింఛన్లు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, రెవెన్యూ, సామాజిక భద్రత తదితర అంశాలపై ప్రజలు వినతులు సమర్పించారు. ప్రతి అర్జీని నిర్లక్ష్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలకు వస్తున్న వినతుల్లో అత్యధికంగా రెవెన్యూ, సర్వే శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటున్నాయని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ తదితర శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్వే నిర్వహించే సమయంలో సంబంధిత భూముల చుట్టుపక్కల ఉన్న రైతులందరికీ ముందస్తుగా నోటీసులు జారీ చేసి, వారందరినీ పిలిపించి, వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని సర్వే శాఖ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్డీవో అరుణ దేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఎస్ఈ ఆర్‌అండ్‌బీ మహేశ్వర్ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, ఐసీడీఎస్ పీడీ విజయ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి వినియోగంఅక్రమ విక్రయాలు సరఫరాపై పోలీసుల ప్రత్యేక నిఘా.





**రైల్వే కోడూరు ఆగస్టు 7 రిపబ్లిక్ న్యూస్.** తిరుపతి జిల్లా సూపర్ డెంట్ అఫ్ పోలీస్ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్, ఆదేశాల మేరకు,రేణిగుంట డీఎస్పీ, వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో శుక్రవారం రైల్వే కోడూరు టౌన్‌లో గంజాయి వినియోగంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించామని కోడూరు పట్టణ సిఐ చంద్రశేఖర్ తెలియజేశారు,ఈ సందర్భంగా చిట్వేల్ రోడ్‌లోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం సమీపంలో గంజాయి టెస్ట్ కిట్లను ఉపయోగించి 210 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించమని, అలాగే మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా పోలీసులు ఈ ప్రత్యేక తనిఖీలను చేపట్టడం జరిగిందన్నారు,గంజాయి సరఫరా వ్యవస్థపై ప్రత్యేక నిఘా!గంజాయి వినియోగం, విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు పోలీసు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేశామన్నారు. అనంతరం గంజాయి సరఫరా చేసే వ్యక్తులు, విక్రయదారులు, వినియోగదారుల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నమన్నారు. ప్రజలు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, సరఫరాకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి సహకరించలన్నారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే తీవ్రమైన అనర్థాలపై యువత, విద్యార్థులు మరియు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నమన్నారు. అనంతరం గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ సరఫరాకు పాల్పడే వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోరైల్వే కోడూరు సబ్ ఇన్స్పెక్టర్ యల్. ప్రసాద్ రెడ్డి, ఏ యస్ ఐ, ఆయన సిబ్బంది, వైద్య అధికారులు ఆయన సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్నా మీకోసంలో ఎల్ నినో ప్రభావ విచారణ కార్యాచరణ ప్రణాళిక అవగాహన కార్యక్రమం

**ఓర్వకల్లుమండల వ్యవసాయ అధికారి మధుమతి రైతులకు అవగాహన కార్యక్రమం**




**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు07(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల గ్రామాలన్నింటిలో ప్రచారంనిర్వహించబడుతుంది దీనిలో భాగంగా,ఆచార్య ఎన్ .జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నియమించిన ఎల్ నినో కంబాట్ శాస్త్రవేత్తల బృందం ఓర్వకల్ మండలంలో రైతులకు పంటల యాజమాన్యంపై అవగాహన,ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయవిశ్వవిద్యాలయం నియమించిన ఎల్‌నినో కంబాట్ మరి శాస్త్రవేత్తల బృందం ఈ రోజు కర్నూలు జిల్లా, ఓర్వకల్ మండలంలోని హుస్సేనాపురం,ఉప్పలపాడు, ఉయ్యాలవాడ మరియు ఇతర గ్రామాల్లో పర్యటించి రైతులతో సమావేశమైంది.
ఈ బృందంలో జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా మరియు శిక్షణ కేంద్రం (ఏరువాక కేంద్రం), కర్నూలు ప్రధాన శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డా.ఆర్.శారదా జయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త డా . పి. సుజాతమ్మ, సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.బాలాజి నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.మౌనిక , మండల వ్యవసాయ అధికారి కె.మధుమతి మరియు వి,ఎ,ఎ లు యాస్మిన్, ఏంజెల్ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు కృష్ణా రెడ్డి, వెంకటేశ్వర్లు, నజీర్ మరియు ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నిరాశ చెందకుండా ధైర్యంగా ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కోవాలని సూచించారు. తక్కువ నీటి అవసరం ఉండే, స్వల్పకాలిక పంట రకాలను ఎంపిక చేసుకోవాలని, అంతరపంటలు సాగు చేయడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రత్యామ్నాయంగా కొర్ర, పెసర, అలసంద, సజ్జ వంటి పంటలను సాగు చేయాలని, పొలాలను ఖాళీగా ఉంచకుండా అందుబాటులో ఉన్న తేమను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే సాగులో ఉన్న పంటల్లో తేమ సంరక్షణ చర్యలు చేపట్టాలని, కలుపు మొక్కల నివారణ, అంతర దుక్కులు, మల్చింగ్ వంటి పద్ధతులను పాటించాలని తెలిపారు. అలాగే బెట్ట పరిస్థితుల నుంచి పంటలను కాపాడేందుకు 19:19:19 లేదా పొటాషియం నైట్రేట్ ఎరువులలో ఏదో ఒకదానిని లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి ఆకులపై పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయవిశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించాలని, అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు వాడాలని, అలాగే సమగ్ర పోషక యాజమాన్యం చేపట్టాలని, అలాగే ప్రస్తుతం ఉన్న ప్రత్తి మరియు కంది పంటలలో గమనించిన పురుగులు మరియు తెగుళ్ల పై రైతులకు యాజమాన్య పద్ధతులను వివరించారు. తెగుళ్ల మందులను విచక్షణారహితంగా అధిక మోతాదులో ఉపయోగించి సాగు ఖర్చును పెంచుకోవద్దని సూచించారు. పంటలను నిరంతరం పరిశీలిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే సమీప ఆచార్య ఎన్. జి రంగా వ్యవసాయ శాస్త్రవేత్తలను మరియు వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతులతో ముఖాముఖి చర్చల్లో పాల్గొని ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, చేయవలసిన పద్ధతులు మరియు భూసార సంరక్షణ మొదలగు అంశాల పై క్లుప్తంగా వివరించారు.

## టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీగా జెల్ల భాగయ్య అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మాదిగ బుచ్చయ్య ఏకగ్రీవ ఎన్నిక

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



టీ వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కామగల్ల నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నూతన నియామకాలు చేపట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా సెక్రెటరీ బి రాజు జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ప్రభు జిల్లా జాయింట్ సెక్రటరీగా జెల్ల భాగయ్యను, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మాదిగ బుచ్చయ్యను అందోల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నాగరాజ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులకు జిల్లా అధ్యక్షుడు కామగల్ల నరేష్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సంఘ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ టీ వై జె ఎఫ్ అభివృద్ధికి కృషి చేస్తామని జెల్ల భాగయ్య, మాదిగ బుచ్చయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా సంగారెడ్డి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## నేడే సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాదిగల బోనాల జాతర

**జాంబవంతుని వారసులైన మాదిగలం కులదైవంగా ఎల్లమ్మ తల్లిని పూజిస్తాం**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు7( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నేడు జరుగుతున్నటువంటి ఆషాడ మాసం సందర్భంగా మాదిగ కులస్తులు అందరం కలిసి మొదటిసారి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించాలని సంగారెడ్డి మాదిగ బోనాల ఉత్సవ కమిటీ నిర్ణయించింది ఈ కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలో ఐ బి గెస్ట్ హౌస్ నుండి హస్తాబల్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం మరియు నల్ల పోచమ్మ తల్లి దేవాలయం వరకు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని బోనాల ర్యాలీ డబ్బులు డీజే జోగిని పోతురాజుల ఆట పాటలతో నిర్వహించాలని సంగారెడ్డి జిల్లాకు చెందిన మాదిగలు అందరూ కలిసి నిర్ణయించారు కావున ఆగస్టు 8 శనివారం నాడు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమంలో మాదిగ ప్రజా ప్రతినిధులు నాయకులు డాక్టర్స్ అడ్వకేట్స్ అధికారులు ఉద్యోగులు జర్నలిస్టులు మహిళలు యువకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం తదనంతరం భోజన సదుపాయం కూడా కలదు స్థలం హస్త బాల్ తోటలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది

## ఆషాఢ మాస బోనామెత్తిన రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యర్తులు

**రాయికల్ ఆగస్టు'07( రిపబ్లిక్ న్యూస్)**



ఆషాడ మాష బోనమెత్తిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు జగిత్యాల్ జిల్లా రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు పులివేషధారణలో పోతరాజులుగా, బాలికలు అమ్మవారి వేషధారణలో అలంకరించుకుని బోనాలు ఎత్తుకుని పట్టణంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పట్టణంలోని పలు కూడళ్లలో భక్తిశ్రద్ధలతో నృత్యాలు చేస్తూ బోనాల ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్థానిక అమ్మవారి దేవాలయానికి చేరుకుని విద్యార్థులు బోనాలను సమర్పించి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ప్రిన్సిపల్ జూపల్లి వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల ఉత్సవం పట్టణ ప్రజలను ఆకట్టుకుంది.

## రాయికల్లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులుచె ఉచిత కంటి వైద్య శిబిరంలో 127 మందికి పరీక్షలు

**సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన సందర్భంగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్**



**రాయికల్ మండలం ఆగస్టు,07( రిపబ్లిక్ న్యూస్)**

సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు

జగిత్యాల్ జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే కంటి వైద్య శిబిరం రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 127 మందికి కంటి పరీక్షలు చేయగా 54మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 3549 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు వాసం ప్రసాద్ తెలిపారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, టెక్నీషియన్ ప్రభాకర్,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,మచ్చ శేఖర్,కొమ్ముల ఆదిరెడ్డి,దాసరి గంగాధర్,కట్ల నర్సయ్య,కుర్మ సుదర్శన్ రెడ్డి,నిమ్మల వెంకట్ రెడ్డి,గంట్యాల ప్రవీణ్,మండలోజు శ్రీనివాస్,ఏలిగేటి అనిల్,వాసం రాజేందర్,పులి రమేష్,అశోక్,సత్యనారాయణ,గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డి వై జె ఎఫ్ యూనియన్ అందోల్ నియోజకవర్గం అధ్యక్షులు ఎం బుచ్చయ్య జన్మదిన వేడుకలు







**అందోల్ ఆగస్టు 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

టీ వై జె ఎఫ్ యూనియన్ ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు యం బుచ్చయ్య జన్మదిన వేడుకలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ సంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు కామగల్ల నరేష్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం టీ వై జె ఎఫ్ అధ్యక్షుడిగా నా పుట్టినరోజు సందర్భంగా నన్ను నియమించినందుకు నాపై నమ్మకంతో యూనియన్ బలోపేతం చేస్తూ యూనియన్ ఇచ్చిన అన్ని పనులలో ముందుకు సాగుతుంది యూనియన్ పరంగా నాకు ఇచ్చిన పదవీ బాధ్యత సక్రమంగా నిర్వహిస్తూ యూనియన్ మంచి పేరు తీసుకొచ్చేలా నేను ముందుకు సాగుతూ నాకు ఈ అవకాశం కల్పించిన టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్ నాకు సహకరించి పదవి బాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా సంగారెడ్డి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అభిజ్ఞ హైస్కూల్లో ఘనంగా బోనాల పండుగ సెలబ్రేషన్

**హత్నూర: 7 ఆగస్టు 26 ( రిపబ్లిక్ న్యూస్)**










అభిజ్ఞ హైస్కూల్లో బోనాల పండుగ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపాల్ మేడం మాట్లాడుతూ, బోనాల పండగ అనేది భారతదేశంలోని తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా హైదరాబాద్ మరియు సికింద్రాబాద్లో ప్రధానంగా జరుపుకునే ప్రతిష్టాత్మకమైన సంస్కృతిక మహోత్సవం మహంకాళి దేవికి అంకితం చేయబడిన ఈ శక్తివంతమైన పండగ అపారమైన మతపరమైన మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది ఇది తీవ్రమైన భక్తి మరియు మత సామరస్యానికి సంబంధించిన కాలాన్ని సూచిస్తుంది మహంకాళి దేవిని శాంతింప చేయడం మరియు సమాజం యొక్క ఆశ శ్రేయస్సు మరియు శ్రేయస్సు కోసం ఆమె ఆశీర్వాదాలు కోరడం స్థానిక ఆచారంగా ప్రారంభమైన బోనాలు యొక్క మూలాలు రెండు దశాబ్దాల నాటివి కాలక్రమ మేన ఇది తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించే గొప్ప దృశ్యంగా పరిణామం చెందింది పౌరాణిక కథలను వర్ణిస్తూ ప్రేక్షకులలో ఆధ్యాత్మిక భావాలను ప్రేరేపించే పోతరాజులు మరియు చిందు భాగవతం వంటి సాంప్రదాయ వృత్తి రూపాలను ప్రదర్శిస్తూ బోనాలకు సంస్కృతిక ప్రదర్శనాలు అంతర్భాగంగా ఉంటాయి ఈ ప్రదర్శనాలు వినోదాన్ని మాత్రమే కాకుండా వారి సంస్కృతిక మూలాలు మరియు విలువల గురించి యువతరాలకు అవగాహన కల్పిస్తాయి. ముగింపులో బోనాలు పండగ కేవలం మతపరమైన కార్యక్రమం కాదు విశ్వాసం సంస్కృతి మరియు సమాజ స్ఫూర్తికి సంబంధించిన వేడుక ఇది తెలంగాణ యొక్క శాశ్వతమైన సాంప్రదాయాలకు ప్రతీక మరియు మహంకాళి దేవి పట్ల లోతైన భక్తిని ప్రతిబింబొస్తుంది ఈ పండుగ ఆధునిక కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతూ తెలంగాణ ప్రజల యొక్క గొప్ప సాంస్కృతి వైవిధ్యం మరియు ఐక్యతకు నిదర్శనంగా మిగిలిపోయింది ఇది ప్రాంతీయ క్యాలెండర్లో ప్రతిష్టాత్మకమైన మరియు ముఖ్యమైన ఘటనగా మారింది. అని విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ మేడం వివరించారు

# ఆరోగ్యశ్రీ స్ఫూర్తి ప్రదాత గౌరవ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ

**ముఖ్యఅతిథి. నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.**

**అందోల్ ప్రతినిధి ఆగస్టు 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



ఆందోల్ నియోజకవర్గ కేంద్రంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం పూర్ర సంతోష్ కుమార్ మాదిగ ఆందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ఉద్దేశించి నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..... ఆగస్టు 7 2004 లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చిన్నారులతో అంబేద్కర్ విగ్రహం ట్యాంక్ బండ్ దగ్గర చేసిన పోరాట ఫలితమే ఈనాడు ఆరోగ్యశ్రీ వచ్చిందని పేర్కొన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు వారి ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే వేల మంది గుండెజబ్బుల చిన్నారులతో రోడ్డు పైకి తీసుకరావడంతో ముఖ్యమంత్రి గారు ఢిల్లీ నుండి ఫోన్ చేసి కృష్ణ మీరు వెంటనే పోరాటం ఆపివేయాలి అని బెదిరించిన ఆత్మస్థైర్యం కోల్పోకుండా గుండె జబ్బు పిల్లల పక్షాన పోరాటం చేసిన ఏకైక సంస్థ ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిని గుర్తుంచుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ యొక్క పథకం ద్వారా దళితులే కాకుండా సమాజంలో అన్ని కులల వర్గ ప్రజలకు వర్తిచే విధంగా పోరాటం చేసిన ఏకైక వ్యక్తి పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారిని ప్రజలు మర్చిపోవద్దని తెలియజేసారు. అప్పట్లో ఉన్నాం పాలకవర్గంగాని, ప్రతిపక్ష వర్గం గాని గుండె జబ్బు చిన్నారుల పక్షాన ఎవరు ముందుకు రాలేకపోయారని కేవలం పద్మశ్రీ మందాకృష్ణ గారు మాత్రమే ముందుకు వచ్చి పోరాటానికి నాంది పలికి విజయం సాధించినటువంటి ఎమ్మార్పీఎస్ ని మంద కృష్ణ మాదిగ గారి సమాజంలో ఏ ఒక్కరు కూడా మర్చిపోవద్దని తెలియజేశారు. కార్యక్రమంలో.. తుడుం రాముల మాదిగ ఎమ్మార్పీఎస్ ఆందోల్ మండల ఇన్చార్జి. ఎర్రోళ్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ చౌటకూరు మండల ఇంచార్జి. మ్యాతారి బాలరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ పుల్కల్ మండల ఇంచార్జి. అందోల్ నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

# రాయికల్ లోశివ భక్త మార్కొండా ఆలయం లో ఘనంగా జరుపుకున్నా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**రాయికల్ మండలం ఆగష్టు,07( రిపబ్లిక్ న్యూస్)**





జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణ పరిధిలోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం యందు చేనేత దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి జాతీయ స్థాయిలో చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంత్సరము ఆగస్టులో ఎడ వ తేదీన జరుగుతుందని స్వదేశీ ఉద్యమాన్ని మరింత గుర్తింపు గా 1905 ఆగస్టులో ఎడవ తారీఖు ప్రారంభం చేసుకుని స్వదేశీ ఆందోళన స్ఫూర్తితో చేనేత కార్మికులు కష్టాన్ని వారి కల నైపుణ్యాన్ని గౌరవించు దానికోసం ఈ రోజు ప్రత్యేక మూగ కేటాయించిన రోజు ఇది. కష్టాన్ని దారంగా మార్చి కలలకు రంగులు అది మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వస్త్రం గా నేస్తం అభూతకల్పనలు ఆవిష్కరించారు మన నేత న్న లు. నిండేన బారతీయిలు కు నిజమెంన అందాలను ఇచ్చే విధంగా చేనేత వస్త్రాలను ధరించి నేతలను కు ప్రోత్సాహం ఇచ్చేవారు చేనేత మన వారసత్వం చేనేత మన ఆత్మ గౌరవం మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత రంగానికి జీవం పోసి ప్రతి ఒక్కరూ చేనేత కార్మికులకు గర్వకారణం ఇచ్చే విధంగా వారి కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారికి మనమంతా గౌరవం తెలుపుతూ వారి కలలు కన్న కలలు ను కాపాడాలని కోరారు. వద్దంటే బట్టలు నెయ్యి గుండె ధర పోతుంటే ఆరు గజాల చీర అగ్గి పెట్ట లో పెట్టే చేతి కుల వృత్తులు ఓర్అన ఓర్అన చేనేత పట్టు చీర నేసిన వస్త్రాలను అగ్గి పెట్టా లో పెట్టి అగ్గి పెట్టా అయ్యిందని. పద్మ శాలి ల గొప్ప మనసు ఉన్నవారు వారందరూ కలిసి నాకూ నేత అన్న లు కలిసి మూడు సార్లు భోజనం పెట్టే వారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆనాడు అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జై అనే చేనేత కార్మికుడు అద్భుతంగా సంప్రదాయం కొనసాగిస్తు అందరి మన్ననలు పొందుతు పట్టు చీర ను నేసి అగ్గి పెట్టే లో ఇమిడే పట్టు చీరలు తయారు చేసి తెలంగాణ నేతలు పని తీరును ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ స్థాయి కి తీసుకెళ్ళి అందరి మన్ననలు పొందిన ప్రపంచ వ్యాప్తంగా పద్మ శాలి లాకు మంచి గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కింది. అంతేకాకుండా అగ్గి పెట్టె లో ఇమిడిన మంచి శాలువ లను కూడా తయారు చేశారు. అని పలువురు వక్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చెఎర్మన్ కటుకం రవీందర్ మాజీ చెఎర్మన్ మోర హనుమాన్ లు పద్మ శాలి సంఘం అధ్యక్షులు బోగ రాజేశం. ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్ యువజన సంఘం అధ్యక్షులు సమళ్లను సతీష్ కడకంట నరేష్ అడెపు రాజీవ్ సంఘం యొక్క సభ్యులు పాల్గొని వివిధ సభ్యులు ప్రసంగించారు. అదే విధంగా ఈ సందర్భంగా సమాజంలో ఉన్న చేనేత కార్మికుల ను సంఘ నాయకులు అందరి సమక్షంలో వారిని చేనేత కళాకారుల ను సన్మానం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల తెలంగాణ ఎక్స్ వేదిక గా శుభాకాంక్షలు తెలిపారు. సిరిసిల్ల కు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరి ప్రసాద్ 170 నిమిషం వ్యవధిలో అగ్గి పెట్టే లో అమర్ చీర ను నేషిన వీడియో ను పెంచుకుంటూ అతని ప్రతిభ ను కొనియాడారు.. భారతీయ సంస్కృతి కి చేనేత హస్తకళా ప్రతీక అని ఆయన అన్నారు.

# ఎల్ నినో ప్రభావ నివారణకు "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ప్రతి రైతు ప్రతి పొలం లక్ష్యంగా సమగ్ర సర్వే, తక్షణ నివారణ చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):** 2026 ఖరీఫ్ సీజన్‌లో ఎల్ నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "రైతన్నా మీకోసం"ను శుక్రవారం నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం పార్నపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి రైతు, ప్రతి వ్యవసాయ భూమిని క్షేత్రస్థాయిలో సందర్శించి పంటల ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడంతో పాటు, ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన నివారణ చర్యలను వెంటనే అమలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. పంటల స్థితి, తేమ కొరత, తెగుళ్ల ప్రభావం, ఎండిపోతున్న పంటలు, ఖాళీగా ఉన్న భూములను గుర్తించి, అవసరమైన చోట ప్రాణాధార నీటిపారుదల (లైఫ్ సేవింగ్ ఇరిగేషన్), రక్షణాత్మక స్ప్రేలు, మల్చింగ్, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్, విత్తన పెల్లెటింగ్, అంతర పంటలు, స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏపీ ఏఐఎంఎస్2.0 మరియు ఫార్మర్ యాప్ ద్వారా ప్రతి పొలం వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేసి, రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏర్పాటు చేసిన బహుళ శాఖల కమిటీల ద్వారా ప్రతి రైతును, ప్రతి భూమిని సందర్శించి ఈ-పంట (ఈబి క్రాప్) నమోదు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని రెండు దశల్లో అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి ఏడు రోజులలో ప్రతి పొలాన్ని పరిశీలించి పంటల స్థితిని నిర్ధారించడం, ఈ-పంట నమోదు చేయడం, రైతులకు తక్షణ సాంకేతిక సూచనలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతర 2 నుండి 9 వారాల వరకు నివారణ చర్యల అమలు, పునఃసందర్శనలు, ఫోటోలు అప్‌లోడ్ చేసి పురోగతిని నమోదు చేయడం, రైతు యాప్ డౌన్‌లోడ్, పంటల ఆరోగ్య స్థితి, సాగు పురోగతిని నిరంతరం పర్యవేక్షించడం చేపడతారని వివరించారు..వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, రోజువారీ సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎల్ నినో పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటలు, నివారణ చర్యలపై రూపొందించిన అవగాహన కరపత్రాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే రైతులకు విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్ శ్రీనివాసులు, వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, బండి ఆత్మకూరు తహసీల్దార్ పద్మావతమ్మ, వ్యవసాయ అధికారి పవన్ కుమార్, మండల స్థాయి అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

**ప్రజలకు సంతృప్తి కలిగే విధంగా సమగ్ర పరిష్కారం అందించాలి**

**వచ్చే వారం రోజుల్లో వంద శాతం ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజలు పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి ఫిర్యాదును కేవలం పరిష్కరించినట్లు నమోదు చేయడం కాకుండా, ప్రజలకు పూర్తి స్థాయిలో సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన, సమగ్ర పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. వన్ మంత్ ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం లోని బండి ఆత్మకూరు మండలం, పార్న పల్లె గ్రామంలో టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ లు, అడిషనల్ ఎస్పీ సుస్మిత తో కలిసి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయగా, ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఈ విడతతో ఆ ప్రాంతానికి సంబంధించిన పీజీఆర్ఎస్ ప్రక్రియ కూడా పూర్తికానుందని పేర్కొన్నారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 1,322 ఫిర్యాదులు అందగా, వాటిలో 723 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈరోజు అందిన వినతులతో కలిపి మొత్తం ఫిర్యాదుల సంఖ్య దాదాపు 2 వేల వరకు చేరే అవకాశం ఉందన్నారు. మిగిలిన ఫిర్యాదులను ఈ వారంలో పూర్తిస్థాయిలో పరిశీలించి, నాణ్యమైన పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..ఫిర్యాదులను కేవలం ముగించడం కాకుండా, ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరే విధంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి సమగ్ర పరిష్కారం అందించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా అభివృద్ధి పనులకు సంబంధించినవి, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిష్కరించిన ముఖ్యమైన అంశాలకు ప్రజాప్రతినిధుల సమక్షంలో ధృవీకరణ (ఎండార్స్‌మెంట్) కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. సంబంధం లేని శాఖల నుంచి సమాధానాలు ఇవ్వడం, సరైన వివరణ లేకుండా ఫిర్యాదులను మూసివేయడం వంటి చర్యలు ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఫిర్యాదుల పరిష్కార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు..వచ్చే మంగళవారం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, ఫిర్యాదుల పరిష్కార పురోగతితో పాటు వాటి నాణ్యతను కూడా సమీక్షిస్తామని తెలిపారు. యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన ఫిర్యాదుల పరిష్కారాలను, వాటికి సంబంధించిన ఎండార్స్‌మెంట్‌లను పరిశీలిస్తామని చెప్పారు. వారం రోజుల్లో వంద శాతం ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఆత్మకూరు, మహానంది, వెలుగోడు, శ్రీశైలం నియోజకవర్గాల్లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందించారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నమ్మకంతో సమర్పించిన ప్రతి వినతిపత్రానికి ప్రాధాన్యతనిస్తూ పరిష్కారం అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే కుటుంబ వివాదాలు వంటి కొన్ని అంశాలు ప్రభుత్వ పరిధిలో నేరుగా పరిష్కరించలేని కారణంగా పెండింగ్‌లో ఉండే అవకాశం ఉంటుందని



తెలిపారు. అలాంటి ఫిర్యాదులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో సంబంధిత ఫిర్యాదుదారులకు స్పష్టమైన సమాచారం అందజేస్తామని పేర్కొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి**

నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువయ్యేలా రూపొందించిన మంచి కార్యక్రమమని ఎమ్మెల్యే తెలిపారు. సాధారణంగా జిల్లా కేంద్రంలో మాత్రమే నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలానికి విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే స్వీకరించి, వీలైనంత త్వరగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు అందిన ఫిర్యాదుల్లో అధిక శాతం సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేశారని తెలిపారు. గత నెల రోజులుగా జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా శ్రమించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాలికల భద్రతకు శక్తి యాప్





**విద్యార్థులకు పోలీసుల అవగాహన--**

**రిపబ్లిక్ న్యూస్ నంద్యాల క్రైమ్ ఆగస్టు 7:** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ ఆర్. రామాంజి నాయక్ సూచనలతో, ఆత్మకూరు రూరల్ సీఐ ఎం. సురేష్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో, పాములపాడు ఎస్ఐ పి. తిరుపాల్ ఆధ్వర్యంలో శ్రీ శారదా విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సుమారు 250 మంది విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, మహిళా భద్రత, పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, మహిళల సహాయం కోసం 181, చిన్నారుల రక్షణకు 1098, సైబర్ మోసాలపై 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే మైనర్లు వాహనాలు నడపరాదని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా విడుదల చేస్తున్న నీరు తాగునీటి అవసరాలకే

**వెలుగోడు, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లలో తాగునీటి నిల్వల కోసం మాత్రమే నీటి తరలింపు**

**ఖరీఫ్‌లో వరి సాగుకు దూరంగా ఉండి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు07 (రిపబ్లిక్ న్యూస్):** పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ప్రస్తుతం విడుదల చేస్తున్న నీరు కేవలం తాగునీటి అవసరాల దృష్ట్యా మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ జి రాజ కుమారి గణియా తెలిపారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి విడుదలవుతున్న నీటిని వెలుగోడు, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లలో తాగునీటి అవసరాలకు అనుగుణంగా నిల్వ చేయడం జరుగుతోందని స్పష్టం చేసారు.

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు వరి సాగు చేపట్టకుండా ఉండాలని విజ్ఞప్తి చేసారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని మినుములు, కంది, పెసర, కొర్ర, ఆముదం, సోయాబీన్స్ తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు రైతులు పరిస్థితులను అర్థం చేసుకొని పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను అనుసరించి సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ల్యాప్‌టాప్‌లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**విలేజ్ సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సూచన**





**నంద్యాల బ్యూరో, ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమం కోసం అందజేస్తున్న ల్యాప్‌టాప్‌లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా విలేజ్ సర్వేయర్లను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సర్వే శాఖ ద్వారా సరఫరా చేయబడిన 30 హెచ్‌పీ కంపెనీ ల్యాప్‌టాప్‌లను (ఒక్కొక్కటి సుమారు రూ.1.53 లక్షల విలువ) రీ-సర్వే పనుల నిర్వహణ కోసం విలేజ్ సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకువస్తూ రీ-సర్వే ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ల్యాప్‌టాప్‌లను అందజేస్తోందన్నారు. వీటిని అత్యంత జాగ్రత్తగా సంరక్షిస్తూ పూర్తిస్థాయిలో వినియోగించి రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు..రీ-సర్వే చేపట్టే ముందు సంబంధిత భూ యజమానులకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలోనే పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ప్రజలతో సమన్వయం పెంపొందిస్తూ ఎలాంటి వివాదాలకు తావులేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రామమోహన్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్లు, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా రూ.10.20 లక్షల బ్యాంక్ లింకేజీ మెగా చెక్కు పంపిణీ



**నంద్యాల బ్యూరో, ఆగస్టు07 (రిపబ్లిక్ న్యూస్):** చేనేత కార్మికులు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాజాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లాలోని ఏడు స్వయం సహాయక సంఘాలకు చెందిన ఎనిమిది మంది సభ్యులకు బ్యాంక్ లింకేజీ ద్వారా మొత్తం రూ.10.20 లక్షల రుణానికి సంబంధించిన మెగా చెక్కును జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చేనేత కార్మికులు మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ, ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే బ్యాంక్ లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు మంజూరైన రుణాలను సక్రమంగా వినియోగించుకుని తమ జీవనోపాధిని విస్తరించుకోవాలని, నెలకు కనీసం రూ.15 వేలకుపైగా నికర ఆదాయం పొందేలా ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.బి. శ్రీధర్ రెడ్డి, సంజామల మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు అనురాధ, బాల చౌడమ్మ తదితరులు పాల్గొన్నారు

# నేటివ్ అరకు కాఫీ కేంద్రం రాష్ట్రస్థాయి 'ఇన్నోవేటివ్ పర్ఫార్మర్ అవార్డు'కు ఎంపిక

**అవార్డును లబ్ధిదారు షేక్ ముబీన్‌కు అందజేసి మరింత మెరుగైన పనితీరుతో ఆదర్శంగా నిలవాలని సూచన**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, ఆగస్టు07 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నేటివ్ అరకు కాఫీ కేంద్రం రాష్ట్రస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు 'ఇన్నోవేటివ్ పర్ఫార్మర్ అవార్డు'కు ఎంపికైంది. ఏప్రిల్, మే, జూన్ నెలల పనితీరు ఆధారంగా ఈ అవార్డును నేటివ్ అరకు కాఫీ రాష్ట్రస్థాయి సీఈఓ ప్రకటించి పంపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శుక్రవారం అవార్డును నేటివ్ అరకు కాఫీ కేంద్రం నిర్వహిస్తున్న లబ్ధిదారు షేక్ ముబీన్‌కు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత మెరుగైన పనితీరు కనబరుస్తూ, సుస్థిరమైన జీవనోపాధిని సాధించడంతో పాటు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.బి. శ్రీధర్ రెడ్డి, నేటివ్ అరకు కాఫీ కేంద్రం లబ్ధిదారు షేక్ ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

ప్రజా రిపబ్లిక్



# చౌడేపల్లి ఆరోగ్య కేంద్రంలో లో మాతా శిశు ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 07 రిపబ్లిక్ న్యూస్**




గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కాతి కావ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సమాజ శ్రేయస్సులో భాగస్వాములైన ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, స్టాఫ్ నర్సులు మరియు స్థానిక ప్రజలకు వివిధ ఆరోగ్య అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ, సరైన పోషకాహారం, రోగనిరోధకత, మహిళా శారీరక ఆరోగ్యం ఇన్ఫెక్షన్ల నివారణ విధానాలపై స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు.

క్షేత్రస్థాయిలో పనిచేసే ముందు వరుస ఆరోగ్య కార్యకర్తల బాధ్యతలను వివరిస్తూ, వారి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు డాక్టర్ కావ్య క్లినికల్ మెళకువలు, సులువైన కౌన్సెలింగ్ పద్ధతులను ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు.సమాజ ఆరోగ్య పరిరక్షణకు ఆమె కనబరుస్తున్న అంకితభావం, నిరంతర సేవలను గుర్తిస్తూ నిర్వాహక సంస్థ డాక్టర్ కాతి కావ్యకు 'ప్రశంసా పత్రం' అందజేసి ఘనంగా సత్కరించింది. ప్రణాళికాబద్ధంగా నిర్వహించిన ఇలాంటి నాణ్యమైన శిక్షణా కార్యక్రమాలు స్థానికంగా వైద్య సేవల ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని వైద్యాధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏపీ ఎన్ఆర్టి కోఆర్డినేటర్ గా శ్రీరామ్ జగదీష్

**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 07 రిపబ్లిక్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేశాలలో నివసిస్తున్న ప్రవాస ఆంధ్రుల అభ్యున్నతికి సంక్షేమం కోసం ఏపీ ఎన్నార్టీ కోఆర్డినేటర్లను నియమించింది రెండవ జాబితాలో అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి కి చెందిన శ్రీరామ గోపాల్, ప్రభావతమ్మ దంపతుల కుమారుడు శ్రీరామ జగదీష్ రాయల్ ఉద్యోగరీత మలేషియాలో స్థిరపడ్డాడు గత కొన్ని సంవత్సరాలుగా మలేషియా ఆంధ్ర అసోసియేషన్ ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్కు చెందిన పలువురు ఒక్కటిగా ఏర్పడి ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉత్తమ రైతు ఉత్తమ జర్నలిస్టులు మరియు వివిధ రంగాల వారితోపాటు మన ప్రజా ప్రతినిధులను మలేషియా దేశానికి ఆహ్వానించి వారందరినీ ఘనంగా సత్కరించి అవార్డులను అందజేస్తున్నారు మలేషియా దేశంలో నివసిస్తున్న ప్రవాస ఆంధ్రులకు అక్కడి ఇండియన్ ఎంబసీ తో సమన్వయం చేసుకొని ప్రవాస ఆంధ్రుల సంక్షేమం కోసం సేవలందిస్తారని ఎన్ఆర్ఐ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎన్నార్టీ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ రవికుమార్ వేమూరు ఒక ప్రకటనలో తెలియజేశారు మలేషియా దేశంలోని మలేషియా ఆంధ్ర అసోసియేషన్ సభ్యులను ఏపీ ఎన్నార్టీ కోండిటర్లుగా ప్రభుత్వం నియమించడం ఆపై మరింత భారం తిరిగిందని మలేషియా ఆంధ్ర అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ జగదీష్ రాయల్ తెలియజేశారు.

# ఎల్‌నినో పై రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించండి



**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 07 రిపబ్లిక్ న్యూస్** ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సూచనలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలియజేశారు . ఈ సందర్భంగా దుర్గ సముద్రం పంచాయతీలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చునని తెలియజేశారు పంటల సాగు తదితర విషయాలపై అవగాహన కల్పించారు.డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను వినియోగించి నీటిని ఆదా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ పాల్గొన్నారు.

# గడ్డంవారిపల్లిలో 'మేరా రేషమ్ మేరా అభియాన్' సదస్సు



**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 07 రిపబ్లిక్ న్యూస్**

చౌడేపల్లి మండలం, గడ్డంవారిపల్లి గ్రామంలో "మేరా రేషమ్ మేరా అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిఎస్ఓ రాధా మేడమ్, సీఎస్‌బీ సైంటిస్ట్ అలేఖ్య మేడమ్, ఏఎస్ఓ అరుణ మేడమ్ మరియు టీఏ వనజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డిఎస్ఓ రాధా మేడమ్ రైతుల మల్బరీ తోటలను, పట్టుపురుగుల పెంపకం షెడ్లను క్షేత్రస్థాయిలో సందర్శించారు. పట్టు పరిశ్రమ అభివృద్ధికై ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు, సబ్సిడీల వివరాలను రైతులకు సమగ్రంగా వివరించారు. మల్బరీ తోటల రక్షణ కోసం తోటల చుట్టూ నేపియర్ గడ్డి సాగు చేయాలని రైతులకు సూచించడంతో పాటు, దిగుబడి పెంపునకు అవసరమైన పలు సాంకేతిక సలహాలు అందించారు.అనంతరం సీఎస్‌బీ సైంటిస్ట్ అలేఖ్య మేడమ్ మాట్లాడుతూ, మల్బరీ తోటలు మరియు పట్టుపురుగులను ఆశించే వివిధ రకాల తెగుళ్లు, వ్యాధులు గురించి రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక రైతు శ్రీ సుబ్రహ్మణ్యం గారి మల్బరీ తోటలో వేరు కుళ్లు వ్యాధి నివారణపై ప్రత్యక్ష క్షేత్ర ప్రదర్శన నిర్వహించి, వ్యాధి నివారణకు చేపట్టాల్సిన చర్యలను ప్రాక్టికల్‌గా చూపించారు.ఈ కార్యక్రమంలో చౌడేపల్లి, సోమల, మరియు సదుం మండలాలకు చెందిన విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్లు స్థానిక పట్టు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ సాక్షిగా రెండవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష.







**రైల్వే కోడూరు ఆగస్టు 7 రిపబ్లిక్ న్యూస్.**

సాక్షాత్తు భారత జాతిపిత మహాత్మా గాంధీ సాక్షిగా ఆయన విగ్రహం సమక్షంలో శుక్రవారం డీఎస్సీ 2025వ సంవత్సరం లో జరిగిన స్కామ్‌పై సీబీఐ విచారణ చేపట్టాలి నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి రైల్వేకోడూరు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి కొరముట్ల శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత నడ్డి విరుస్తూ విద్యా వ్యవస్థలో జరిగిన డీఎస్సీ స్కాం కు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ జెన్జీ వార్ పేరుతో ఈ రిలే నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగుతున్నదని ఈ సందర్భంగా విద్యా వ్యవస్థలో విద్యామంత్రి చేసిన నిర్వాహకం దృష్టిలో పెట్టుకొని నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామాచేయాలని,చేసే వరకు ఉద్యమం ఆగదని ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ 2025 నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై సమగ్ర సీబీఐ విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని,

రాజీనామా చేసే వరకు ఈ ఉద్యమం ఒక్క అడుగు కూడా వెనక్కి వేసే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడిన ప్రభుత్వాన్ని ప్రజల ముందే నిలదీస్తామని హెచ్చరించారు,

విద్యార్థులు, నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు,కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని, ఉద్యోగాల భర్తీ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం ప్రారంభించిన ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం అవుతుందని, ప్రభుత్వం స్పందించి న్యాయం చేసే వరకు పోరాటం నిరంతరాయంగా కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు,

నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, నిరుద్యోగ భృతిని విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు, వైఎస్ఆర్సిపి రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్, గుంతకల్లు డిఆర్ యుసిసి సభ్యుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి సీనియర్ దళిత నాయకుడు లింగం లక్ష్మీకర్, మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, జడ్పిటిసి రామ్ నాథం, తాలూకా అధ్యక్షుడు మోరి శివశంకర్ రెడ్డి సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,యువ నాయకుడు సుకుమార్ జిల్లా యూత్ కమిటీ మెంబర్ తల్లెం సుధీర్ రెడ్డి, మైనారిటీ నాయకుడు సయ్యద్ రిజ్వాన్ తదితరులు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపారు. నిరుద్యోగ యువత న్యాయమైన డిమాండ్ల సాధనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు,

# చేనేత కళాకారుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

## --12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో 'నేతన్న సేవ' పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే









**ఎమ్మిగనూరు, ఆగస్టు 7 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**

12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరులోని కుర్ణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి 'నేతన్న సేవ' పథకాన్ని ప్రారంభించారు.

ముందుగా పద్మశ్రీ మాచాని సోమప్ప విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, అనంతరం సోమప్ప సర్కిల్ నుంచి కుర్ణి కమ్యూనిటీ హాల్ వరకు చేనేత కళాకారులు, మాస్టర్ వీవర్స్‌తో కలిసి భారీ ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, చేనేత కళాకారులకు 'నేతన్న సేవ' పథకం కింద రూ.25 వేల ఆర్థిక సహాయం విడుదల చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి వర్గం సంక్షేమానికి కట్టుబడి ఉందని, చేనేత కుటుంబాల అభ్యున్నతికి పలు కీలక నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే చేనేత పెన్షన్, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రూ.25 వేల 'నేతన్న సేవ' ఆర్థిక సహాయం వంటి పథకాలు చేనేతపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఎమ్మిగనూరు చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు టిడ్కో గృహాల వద్ద వీవర్స్ శాల ఏర్పాటు, బనవాసి వద్ద సమీకృత హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పార్క్ స్థాపన, ఎమ్మిగనూరు చేనేత చీరలు, తువ్వాళ్లు, బెడ్‌షీట్లకు జీఐ ట్యాగ్ తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. దీనివల్ల స్థానిక ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయని చెప్పారు.

అదేవిధంగా పట్టణంలో స్మశానవాటికల ప్రహరీ గోడలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నాయని వెల్లడించారు.

కార్యక్రమం అనంతరం తేరు బజార్‌లోని చేనేత వర్క్‌షెడ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే, చేనేత కళాకారులతో కలిసి సహపంక్తి భోజనం చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఉచిత విద్యుత్, 'నేతన్న సేవ' ఆర్థిక సహాయం, తల్లికి వందనం, స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తోందని వివరించారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్, చేనేత & జౌళి శాఖ అధికారులు, రాష్ట్ర కుర్ణి కార్పొరేషన్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్, టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో చేనేత కళాకారులు, మాస్టర్ వీవర్స్ పాల్గొన్నారు.

# తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం విక్రయాలకు శ్రీకారం

## ప్రత్యేక బియ్యం అమ్మకాల కౌంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే





**ఎమ్మిగనూరు, ఆగస్టు 7 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**

ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్కువ ధర బియ్యం అమ్మకాల కార్యక్రమాన్ని ఎమ్మిగనూరు ముగతి రోడ్డులోని కోఆపరేటివ్ స్టోర్స్ రైస్ మిల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం విక్రయాలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచారు.ఈ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పౌర సరఫరాలు, ఆహార & వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా స్టీమ్ (బీపీటీ) బియ్యం ఓపెన్ మార్కెట్‌లో కిలోకు రూ.62 ఉండగా ప్రత్యేక కౌంటర్లలో రూ.52కే, రా బియ్యం ఓపెన్ మార్కెట్ ధర రూ.58 ఉండగా రూ.50కే విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్లలో ప్రత్యేక బియ్యం కౌంటర్లు, 500 రైస్ మిల్లర్ల విక్రయ కేంద్రాల ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆహార ధాన్యాలను సరసమైన ధరలకు అందించడం కూటమి ప్రభుత్వ సంక్షేమ లక్ష్యమని అన్నారు. పెరుగుతున్న ధరల భారాన్ని తగ్గించి ప్రతి కుటుంబానికి ఉపశమనం కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్ల అభివృద్ధి, మిల్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, సభ్యులు, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షుడు అల్తాఫ్, కమిటీ సభ్యులు, టీడీపీ మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.